కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ సోమవారం 21 ఏప్రిల్ 2025
సంపుటి: 15, సంచిక: 14, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam



# మెగా డీఎస్సీ నోటిఫికేషన్

## విడుదల చేసిన మంత్రి నారా లోకేష్

**అమరావతి ఏప్రిల్ 20 (నిఘా న్యూస్)** ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నవారికి ఏపీ ప్రభుత్వం పండుగ లాంటి శుభవార్త తెలిపింది. ఏపీ ప్రభుత్వం ఇవాళ(ఆదివారం) ఉదయం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డీఎస్సీ ఫైలుపైనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు తొలి సంతకం చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో ఇవాళ చంద్రబాబు 75వ జన్మదినోత్సవం సందర్భంగా డీఎస్సీ అభ్యర్థులకు ఈ తీపి కబురు చెప్పింది. దానిలో భాగంగా ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి ..మిగతా 2లో



### చిట్ట చివరి ఆయకట్టుకు

# సాగునీరు

## తక్కువ ఖర్చుతో అధిక ఆయకట్టు వచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత

ఎత్తిపోతల పథకాలు, చెక్ డ్యాం నిర్మాణం, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

ఎత్తిపోతల పథకాలు, చెక్ డ్యాం నిర్మాణం, రోడ్డు నిర్మాణ, పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన డిప్యూటీ సీఎం

**మధిర ఏప్రిల్ 20(నిఘా న్యూస్)** చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరందేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి మధిర మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. సిరిపురం గ్రామంలో 1240 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 6 కోట్ల 85 లక్షలతో చేపట్టిన చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు, సిరిపురం గ్రామంలో ఐదు కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి, 10 కోట్ల 31 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన మధిర ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ భవన నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. మహాదేవపురం గ్రామంలో సుమారు 952 ఎకరాలకు సాగునీరు అందించేందుకు 12 కోట్ల 14 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన మహాదేవాపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి, రాయపట్నం గ్రామంలో ..మిగతా 2లో

# చంద్రబాబుది... సంస్కారవంతమైన పాలన



## కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామనడం అనాగరికం

- రేవంత్ అనాగరిక చర్యలతో బీఆర్ఎస్‌కు పెరిగిన ఆదరణ
- మంచి పనులు చేయరు చేసిన వాటిని ఆపేస్తారు
- అధికారం ఎవరికి శాశ్వతం కాదన్నది గుర్తుంచుకోవాలి
- మంచి పనులను ఆదరించడం నేర్చుకోండి
- ఇవాళ నష్ట పోయింది బీఆర్ఎస్ కాదు ప్రజలు
- తెలంగాణ భవన్‌లో రాజేంద్రనగర్ సర్కిల్ సమావేశంలో కేటీఆర్



**హైదరాబాద్ ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ఆనవాళ్లు చెరిపేస్తామనడం అనాగరిక చర్య అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంచి పనులను ఆదరించాలి. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పటోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సభలో కేటీఆర్ ప్రసంగించారు. ఇవాళ నష్టపోయింది కేసీఆర్, టీఆర్ఎస్ పార్టీ కాదు. ఇప్పుడిప్పుడే అర్థం అవుతుంది ప్రజలకు. ఔటర్ లోపల కాంగ్రెస్, బీజేపీ ఎత్తుగడలకు ప్రజలు మోసపోలేదు. బీఆర్ఎస్ పార్టీని గెలిపించారు. కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు ఇవ్వలేదు. గోషామహల్ కూడాపోయేది కాదు. ఆగమాగం వల్లే పోయింది. ప్రజలు ఎప్పుడైనా మంచి పనులను ఆదరిస్తారు అని కేటీఆర్ పేర్కొన్నారు. తులం బంగారం కోసం ఆడబిడ్డలు ఆశపడ్డారు. రైతుబంధు రూ. 15 వేలు అని చెప్పేసరికి రైతులు కూడా ఆశపడ్డారు. రూ. 2 లక్షల రుణాల వరకు మాఫీ చేస్తామని చెప్పేసరికి ఆశపడ్డారు. రూ. 4 వేల పెన్షన్ ఇంటికి ఇద్దరికి ఇస్తామని చెప్పేసరికి ఆశపడ్డారు. తొలి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు నింపుతానని రాహుల్ గాంధీ అశోక్ నగర్‌లో ఫోజులు కొట్టి చెప్పేసరికి, మనం ఇచ్చిన లక్షా 60 వేల ఉద్యోగాలు మరిచిపోయారు. పిల్లలు కూడా కొంత టెంప్ట్ అయ్యారు. 420 వాగ్దానాలు చేసి మోసం చేశారు కాంగ్రెసోళ్లు. డిక్లరేషన్ల పేరిట మోసం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తినే పల్లెంలో మన్ను పోసుకున్నట్టు అయింది. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎవరూ అధికారంలోకి వచ్చినా, గత ప్రభుత్వం చేసిన మంచి పనులను అభినందించాలి. ఆనాడు ఆరోగ్య శ్రీని కొనసాగిస్తానని కేసీఆర్ చెప్పారు. చేసి చూపించారు. ఫీజు ..మిగతా 2లో



# ఏపీలో భారీ వర్షాలు

## పలు జిల్లాల్లో పిడుగులు పడే ఛాన్స్

## ఆంధ్ర ప్రదేశ్ వాతావరణంలో విభిన్న మార్పులు

**అమరావతి ఏప్రిల్ 20 (నిఘా న్యూస్)** కొన్నిచోట్ల ఎండలు దంచికొడుతుంటే, మరికొన్ని చోట్ల వానలు పడుతున్నాయి. ఈ క్రమంలో ఏపీ ప్రజలకు తాజాగా వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసింది. ఉత్తర మధ్య మహారాష్ట్ర నుంచి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు ఉపరితల ద్రోణి ఏర్పడింది. ఈ క్రమంలో తెలంగాణ, కర్ణాటక, రాయలసీమ, తమిళనాడు మీదుగా ..మిగతా 2లో

# కర్ణాటక మాజీ డీజీపీ హత్య

## కుటుంబ సభ్యులపైనే అనుమానం వ్యక్తం చేస్తున్న పోలీసులు

**బెంగళూరు ఏప్రిల్ 20 (నిఘా న్యూస్)** కర్ణాటక మాజీ పోలీసు చీఫ్ ఓం ప్రకాష్ తన ఇంట్లో హత్యకు గురయ్యారు. ఆయన శరీరంపై కత్తి గాయాలు, నేలపై రక్తాన్ని పోలీసులు గమనించారు. కుటుంబ సభ్యుల్లో ఒకరు ఆయనను హత్య చేసినట్లు అనుమానిస్తున్నారు. భార్యను అదుపులోకి తీసుకున్నారు. 68 ఏళ్ల ఓం ప్రకాష్ బెంగళూరులోని మూడంతస్తుల బిల్డింగ్‌లో నివసిస్తున్నారు. ఆదివారం ఇంట్లో అనుమానాస్పదంగా ఆయన మరణించినట్లు భార్య పల్లవి పోలీసులకు సమాచారం ఇచ్చింది. కాగా, పోలీసులు ..మిగతా 2లో



### రాచరికం

# మళ్లీ రావాలి



## నేపాల్‌లో భారీ నిరసనలు

కాఠ్మాండూలో రోడ్లపైకి వందలమంది

హిందూ దేశంగా నేపాల్‌ను ప్రకటించాలని డిమాండ్

2

# రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



## 75 కేజీల కేక్‌లతో రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు

**అమరావతి ఏప్రిల్ 20 (నిఘా న్యూస్)** తెలుగుదేశం అధినేత, సీఎం చంద్రబాబు 75వ జన్మదినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఆయన అభిమానులు, టీడీపీ కార్యకర్తలు, నాయకులు భిన్న రూపాల్లో చంద్రబాబు పుట్టినరోజును నిర్వహించారు. భారీ కేకులు కోసి సీఎంకు శుభాకాంక్షలు చెప్పారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. మంగళగిరిలోని తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. 75 కిలోల కేక్ కట్ చేశారు. రాజకీయాల్లోకి రావాలనుకునేవారికి మార్గదర్శి, దార్శనికుడు చంద్రబాబు అని టీడీపీ నేతలు కొనియాడారు. చంద్రబాబు అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తామన్నారు. "స్వర్ణాంధ్రప్రదేశ్ సారథి ..మిగతా 2లో

### విశాఖ

# మేయర్‌గా పీలా

## మిగతా పదవులు కోసం భారీగా ఆశావహులు

మేయరుపై అవిశ్వాస తీర్మానం నెగ్గిన వెంటనే పీలాకు అభినందనలు



**విశాఖపట్నం ఏప్రిల్ 20 (నిఘా న్యూస్)** విశాఖ నగరపాలక సంస్థ మేయరుగా టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావును అధిష్ఠానం ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. శనివారం మేయరుపై అవిశ్వాస తీర్మానం నెగ్గిన వెంటనే ఎంపీలు శ్రీ భరత్, సీఎం రమేష్, ఎమ్మెల్యేలు గంటా, వెలగపూడి, కొణతాల రామకృష్ణ, గణబాబు, పల్లా శ్రీనివాసరావు తదితరులంతా ఆయన్ను అభినందిస్తూ కనిపించింది. కార్యాలయం బయట సైతం కార్యకర్తలు, నాయకులు ఆయన్ను భుజాలపైకి ఎత్తుకున్నారు. దీంతో ఆయన్నే మేయరుగా ఎన్నుకోనున్నట్లు సమాచారం.

### డిప్యూటీ మేయరు పదవి కోసం

జీవీఎంసీలో రెండు డిప్యూటీ మేయరు పదవులున్నాయి. డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌పై ఈనెల 26న మరో డిప్యూటీ మేయరు కటుమూరి సతీష్‌పై జులై తరువాత అవిశ్వాసం పెట్టనున్నారు. ఆయా పదవులకు కూటమి కార్పొరేటర్ల నుంచి భారీగా ఆశావహులున్నారు. టీడీపీ నుంచి ..మిగతా 2లో



### యెమెన్‌పై అమెరికా

# బాంబుల వర్షం

50 లక్ష్యాలు ధ్వంసం

80 మంది మృతి

2

# అమరావతిలో గుజరాత్ మోడల్

## గుజరాత్‌లో మంత్రి నారాయణ బృందం పర్యటన

**అమరావతి/ హైదరాబాద్ ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి నారాయణ బృందం ఆది, సోమవారాల్లో గుజరాత్ లో పర్యటించనుంది. అమరావతి నిర్మాణంలో భాగంగా పలు ప్రాంతాల్లో మంత్రి బృందం అధ్యయనం చేయనుంది. ఆదివారం ఏక్తా నగర్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం, పరిసర ప్రాంతాలను పరిశీలిస్తారు. అమరావతిలో నిర్మించే భారీ విగ్రహాల కోసం మంత్రి నారాయణ, అధికారులు అధ్యయనం చేయనున్నారు. అలాగే గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్ సిటీని పరిశీలిస్తారు. సోమవారం ..మిగతా 2లో



# చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరు

మొదటి పేజీ తరువాయి...

1079 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన రాయపట్నం ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.మధిర మునిసిపాలిటీ 3వ వార్డు, అంబారుపేటలో మధిర నుండి ములుగుమాడు వయా నిదానపురం వరకు ఉన్న రహదారిని 25 కోట్ల అంచనా వ్యయంతో రెండు వరసల రహదారిగా అభివృద్ధి చేయుటకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులకు ఉపముఖ్యమంత్రి, శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ మధిర మండలం సిరిపురం గ్రామంలో 1240 ఎకరాలకు సాగునీరు అందించే దిశగా వైరా నదిపై 6 కోట్ల 85 లక్షలతో చెక్ డ్యాం నిర్మిస్తున్నామని, చెక్ డ్యామ్ నిర్మాణం వల్ల పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయ వృద్ధికి దోహద పడతాయని,వేసవి, చలి కాలంలో భూగర్భ జలాల కొరత తగ్గిపోతుందని అన్నారు.చెక్ డాం పైన 3 చిన్న ఎత్తిపోతల పథకాలు ఉన్నాయని, చెక్ డ్యాం నిర్మాణం వల్ల బ్యాక్ వాటర్ 1.5 కిలో మీటర్ల వరకు ఉంటుందని, చిన్న ఎత్తిపోతల పథకాలకు సంవత్సరం పాటు నీరు అందుబాటులో ఉంటుందని, నది గర్భం సమీపంలో గల గ్రామాలలో భూగర్భ జలాలు అధికంగా పెరుగుతాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.గత ప్రభుత్వం భారీగా అప్పులు చేసి ఖర్చు చేసినప్పటికీ ఆయకట్టు సృష్టించడంలో వైఫల్యం చెందిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తక్కువ ఖర్చుతో కూడుకున్న పనులు చేపట్టి అధిక ఆయకట్టు సాధించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. పేదల సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం సమాంతరంగా చేపడుతుందని అన్నారు. గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలను సంపన్నులుగా చేసే దిశగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద



వివిధ పనులు చేపట్టామని, ఇందిరమ్మ క్యాంటీన్ లు ఏర్పాటు, మండలాలలో పెట్రోల్ బంకుల ఏర్పాటు, రైస్ మిల్లులో ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఖమ్మం సిఇ ఓ.వి. రమేష్ బాబు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, ఇర్రిగేషన్ కల్లూరు సర్కిల్ ఎస్ఇ జి.వాసంతి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఇర్రిగేషన్ మధిర డివిజన్ ఇఇ సి.హెచ్. రామకృష్ణ, మధిర డిఇఇ వి.నాగ బ్రహ్మయ్య, సిరిపురం ఏఇఇ బి.శివ



## యెమెన్‌పై అమెరికా బాంబుల వర్షం

### 50 లక్ష్యాలు ధ్వంసం.. 80 మంది మృతి

**సనా, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** యెమెన్‌పై అమెరికా బాంబుల వర్షం కురిపించింది. అమెరికా యుద్ధ విమానాలు యెమెన్ రాజధాని సనా సహా పలు నగరాలపై బాంబులతో విరుచుకుపడ్డాయి. అమెరికా యుద్ధ విమానాలు యెమెన్‌లో దాదాపు 50 లక్ష్యాలను ధ్వంసం చేశాయి. సనా, హెూదైద, అమ్రాన్ నగరాలపై బాంబులు జార విడిచినట్లు తెలుస్తోంది. శనివారం రాత్రి ఈ దాడులు చోటుచేసుకున్నాయి. తాజా దాడుల్లో హెూదైదలోని పోర్టు, విమానాశ్రయం కూడా ధ్వంసమైనట్లు హూతీలు చెబుతున్నారు. తమ దాడులు ఏమాత్రం ఆగవని అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. కొన్ని రోజుల క్రితమే అమెరికా ఎర్ర సముద్రంలో నౌకాశ్రయంపై చేసిన దాడుల్లో 70 మంది చనిపోయారు. దాదాపు 171 మంది గాయపడ్డారు. ఇప్పటివరకు జరిగిన దాడుల్లో ఇదే అత్యంత తీవ్రమైంది. ఈ దాడిపై ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్ స్పందించారు. ఈ చర్యలు తీవ్ర ఆందోళనకరమన్నారు. కాగా హూతీ రెబల్స్ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆదేశించడంతో ఈ దాడులు జరుగుతున్నాయని నిపుణులు అంటున్నారు.



## అమరావతిలో గుజరాత్ మోడల్

మొదటి పేజీ తరువాయి...

సబర్మతి రివర్ ఫ్రంట్‌ను పరిశీలించారు. అహ్మదాబాద్‌లోని సీఈపీటీ యూనివర్సిటీ (సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంటల్ ప్లానింగ్ అండ్ టెక్నాలజీ) సందర్శిస్తారు. అలాగే అహ్మదాబాద్‌లోని స్పోర్ట్స్ సిటీ, శివారులోని గిఫ్ట్ సిటీని పరిశీలించనున్నారు. మంత్రి నారాయణతోపాటు సీఆర్డీయే కమిషనర్ కన్నబాబు, ఏడీసీ ఛైర్‌పర్సన్ లక్ష్మీ పార్థసారథి, గ్రీనింగ్ కార్పొరేషన్ ఎండీ శ్రీనివాసులు పర్యటనకు వెళ్తున్నారు. కాగా వైసీపీ ప్రభుత్వం చెత్తపన్నుపై పెట్టిన శ్రద్ధ పారిశుద్ధ్యంపై పెట్టలేదని మంత్రి నారాయణ మండిపడ్డారు. మున్సిపాలిటీల నిధులను కూడా జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు. పన్నులతో వచ్చే ఆదాయాన్ని, మున్సిపాలిటీల అభివృద్ధికే కేటాయిస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. స్వచ్ఛాంధ్ర – స్వచ్ఛదివస్ కార్యక్రమంపై మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీర్లతో శనివారం మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. టెలికాన్ఫరెన్స్‌కు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఏపీ సీఎం చంద్రబాబు విదేశీ పర్యటనలో ఉండటంతో మొత్తం ఈ కార్యక్రమం బాధ్యతలు మంత్రి నారాయణకు అప్పగించారు. నెల్లూరులో లాంఛనంగా మంత్రి నారాయణ ప్రారంభించారు. ముందుగా అల్లీపురంలోని డంపింగ్ కేంద్రాన్ని మంత్రి నారాయణ పరిశీలించారు. ఏపీ వ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని అధికారులకు నారాయణ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ అన్ని మున్సిపాలిటీల్లో ఈ – వేస్ట్ సేకరణ భారీగా చేయాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యేలు, అన్ని శాఖల అధికారులు, ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ – వేస్ట్ సేకరణ నిరంతరం జరిగేలా కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీల్లో ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై ర్యాలీ నిర్వాహణ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని చెప్పారు.



## ఏపీలో భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి...

ద్రోణి ప్రభావం కొనసాగుతోంది. ద్రోణి ప్రభావంతో కోస్తాంధ్రలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడతాయని, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలియజేసింది. ఆదివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రాగల రెండు రోజులపాటు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ అధికారులు చెప్పారు. ఆదివారం పలు ప్రాంతాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. వివిధ జిల్లాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు.



## చంద్రబాబుది... సంస్కారవంతమైన పాలన

మొదటి పేజీ తరువాయి...

రియింబర్స్‌మెంట్ కూడా కొనసాగించాం ఇవి రాజశేఖర్ రెడ్డి తెచ్చినవే కదా.. మరి మనం వాటిని రద్దు చేశామా..? చేయలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. ఇవాళ చంద్రబాబు జన్మనదినం హృదయపూర్వకంగా శుభాకాంక్షలు. ఆయన ఐటీ కంపెనీలు తీసుకొచ్చారు. సంస్కారవంతమైన ప్రభుత్వం గత ప్రభుత్వాలను గౌరవిస్తూ ప్రవర్తిస్తది అని కేటీఆర్ తెలిపారు. మేం పదేండ్ల ఉన్నాం, ఆనవాళ్లు చెరిపేస్తాం అనలేదు. అది అనాగరిక చర్య. కాకతీయుల ఆనవాళ్లను కుతుబ్‌షాహీలు, అసఫ్‌జాహీలు కూడా చెరిపేయలేదు. కానీ ఈ ప్రభుత్వం కిరాతక పనులు చేస్తుంది. మంచి పనులు చేయరు. చేసిన మంచి పనులను ఆపుతారు. అభివృద్ధికి అందరం సహకరిస్తాం. కానీ16 నెలల్లో విధ్వంసం జరిగింది. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అన్నారు.. 500 రోజుల తర్వాత కూడా ఏ ఒక్క హామీ అమలు కాలేదు. ఒక్కటే ఒక్కటి ఫ్రీ బస్సు అమలు చేశారు. ఇప్పటి వరకు చూడని చిత్రవిచిత్రాలు బస్సుల్లో చూస్తున్నాం అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

## మెగా డీఎస్సీ నోటిఫికేషన్

మొదటి పేజీ తరువాయి...

నారా లోకేష్ మీడియాతో మాట్లాడారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల ద్వారా మరో ఎన్నికల హామీని నిలబెట్టుకున్నామని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నోటిఫికేషన్ విడుదల చేశామని ప్రకటించారు. ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సుమారు 13,192 పోస్టులు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎస్జీటీ , స్కూల్ అసిస్టెంట్‌తో పాటు 52 ప్రిన్సిపాల్, 273 పీజీటీ, 1718 టీజీటీ పోస్టులను రాష్ట్ర, జోన్ స్థాయి కోటాలో భర్తీ చేయనున్నాట్లు ప్రకటించారు.

### ఎలా దరఖాస్తు చేసుకోవాలంటే...

అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అన్ని వివరాలు cse.ap.gov.in, apdsc.apcfss.inలో పొందుపరిచామని చెప్పారు. అప్లై చేసుకోవాలని భావించే అభ్యర్థులు ఏప్రిల్ 20వ తేదీ నుంచి మే 15వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. జూన్ 6వ తేదీ నుంచి జూలై 6వ తేదీ వరకు సీబీటీ విధానంలో ఈ పరీక్షలు జరుగనున్నాయని తెలిపారు. మెగా డీఎస్సీ -2025 పరీక్షకు సంబంధించిన పూర్తి సమాచారం, ఉపాధ్యాయ పోస్టుల వివరాలు, పరీక్షా షెడ్యూలు, సిలబస్, నోటిఫికేషన్, హెల్ప్‌డెస్క్ వివరాలు సంబంధిత వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని లోకేష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డీఎస్సీ అభ్యర్థులందరికీ మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ సజావుగా సాగడానికి మంత్రి నారా లోకేష్ వీడియో విడుదల చేశారు.



## రాచరికం మళ్లీ రావాలి

### నేపాల్‌లో భారీ నిరసనలు

### కాఠ్మాండూలో రోడ్లపైకి వందలమంది

### హిందూ దేశంగా నేపాల్‌ను ప్రకటించాలని డిమాండ్

కాఠ్మాండూ: నేపాల్‌లో మళ్లీ రాచరిక పాలన రావాలని వందలాది మంది కాఠ్మాండూలో ఆదివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. పార్లమెంటు, ప్రధాన మంత్రి నివాసం ఉన్న హై సెక్యూరిటీ జోన్ సమీపంలో రాష్ట్రీయ ప్రజాతంత్ర పార్టీకి చెందిన దాదాపు 1,500 మంది ధర్నా చేశారు. 'గణతంత్ర విధానం నశించాలి', 'రాచరికం మళ్లీ రావాలి', 'నేపాల్‌ను హిందూ దేశంగా ప్రకటించాలి' అంటూ నినాదాలు చేశారు. ఆర్‌పీపీ చైర్మన్ రాజేంద్ర లింగ్డెన్, సీనియర్ నేతలు పశుపతి షంషేర్ రాణా, మాజీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ధ్రుబ బహదూర్ ప్రధాన్ తదితరులు ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

ఈ నేపథ్యంలో కాఠ్మాండూలోని కీలక ప్రాంతాల్లో వేలాది మంది పోలీసులను ప్రభుత్వం మోహరించింది. అనుమతిలేని ప్రదేశాల్లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన ఆర్‌పీపీ నేతలు, కార్యకర్తలను అరెస్ట్ చేశారు. నేపాల్ ప్రతినిధుల సభలో ఆర్‌పీపీ ఐదో అతి పెద్ద పార్టీ. పోలీసులు అరెస్ట్ చేసిన తమ నేతలను వెంటనే విడుదల చేయాలని ఈ పార్టీ డిమాండ్ చేసింది. తమ నిరసనలను కొనసాగిస్తామని స్పష్టం చేసింది.

## కర్ణాటక మాజీ డీజీపీ హత్య

మొదటి పేజీ తరువాయి...

ఆ ఇంటికి చేరుకున్నారు. ఓం ప్రకాష్ కత్తి గాయాలతో మరణించినట్లు గమనించారు. నేలపై రక్తం కారి ఉండటాన్ని గమనించారు. ఓం ప్రకాష్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య పల్లవిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఆమెతోపాటు కూతురిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు బీహార్‌లోని చంపారన్‌కు చెందిన ఓం ప్రకాష్ 1981 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ పోలీస్ సర్వీస్ అధికారి. 2015 మార్చిలో కర్ణాటక డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా ఆయన నియమితులయ్యారు. 2017లో ఆ హెూదాలో పదవీ విరమరణ చేశారు. దీనికి ముందు కర్ణాటక ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్, హెూంగార్డ్స్ చీఫ్‌గా వ్యవహరించారు.

## విశాఖ మేయర్‌గా పీలా

మొదటి పేజీ తరువాయి...

గంధం శ్రీనివాసరావు, మొల్లి హేమలత, గొలగాని మంగవేణి ఈ డిప్యూటీ మేయరు పదవిని ఆశిస్తున్నారు. జనసేన నుంచి పీతల మూర్తియాదవ్, దల్లి గోవింద్‌రెడ్డిల పేర్లు వినిపిస్తున్నాయి. వీరితో పాటు ఇటీవల జనసేనలో చేరిన మరో ముగ్గురు కార్పొరేటర్లు సైతం ఆశిస్తున్నారు. ఫ్లోర్ లీడర్ పదవి గాజువాక కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావుకు దక్కే అవకాశాలున్నాయని చెబుతున్నారు. అయితే 26 తర్వాత ఖాళీ అయ్యే డిప్యూటీ మేయరు పదవి ఎవరికిస్తారనేది ఆసక్తిగా మారింది.

### నాలుగేళ్ల పదవి సంతృప్తినిచ్చింది

నాలుగేళ్లుగా నగర ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగడంతో పాటు మేయరు పదవి సంతృప్తినిచ్చిందని మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. విశాఖ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేశానని అన్నారు. ఇందుకు సహకరించిన నగర ప్రజలకు, కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. తన హయాంలో జరిగిన అభివృద్ధి చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. జాతీయ స్థాయిలో నగరానికి స్వచ్ఛతా ర్యాంకులు సాధించామని తెలిపారు.

### వైఎస్సార్సీపీ కార్పొరేటర్లను ప్రలోభ పెట్టారు

జీవీఎంసీ మేయర్ పీఠాన్ని కూటమి ప్రభుత్వం అడ్డదారుల్లో కైవసం చేసుకుందని మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త కురసాల కన్నబాబు విమర్శించారు. శనివారం విశాఖ నగర వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మేయర్‌గా తాము యాదవ మహిళకు అవకాశం కల్పిస్తే, కూటమి ప్రభుత్వం కుట్రలు, కుతంత్రాలతో ఆమెను దించేసిందని ఆరోపించారు. చావు తప్పి, కన్నులొట్ట పోయిన విధంగా అవిశ్వాస తీర్మానంలో నెగ్గారని అన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

మొదటి పేజీ తరువాయి...

నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ప్రసంగాలు పేరుతో రెండు సంపుటాలు ఉన్న పుస్తకాన్ని ఉప సభాపతి రఘురామ, కేంద్ర మాజీమంత్రి అశోక్ గజపతిరాజు అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఆవిష్కరించారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వరస్వామి సన్నిధిలో చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు, హెూమాలు చేశారు.

### 75 అడుగుల చిత్రపటానికి పాలాభిషేకం

తిరుపతి అలిపిరి శ్రీవారి పాదాల వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలు కొబ్బరికాయలు కొట్టి వేంకటేశ్వరస్వామి, సప్తగిరి గో ప్రదక్షిణశాలలోని కృష్ణుని ఆలయాల్లో పూజలు నిర్వహించి గోవులకు దాణా పెట్టారు. తిరుమల శ్రీవారి ఆలయ అఖిలాండం వద్ద సీఎం అభిమానులు 750 కొబ్బరి కాయలు కొట్టి ఏడున్నర కేజీల కర్పూర హారతులు సమర్పించారు. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దివ్యాంగ పాఠశాల విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసి ఆర్‌డీటీ సంస్థకు లక్ష రూపాయలు విరాళం ఇచ్చారు. అనంతపురం క్లాక్ టవర్ వద్ద 75 అడుగుల చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఆయుర్ దేవత హెూమం: నంద్యాల జిల్లా బనగానపల్లి ఆసుపత్రిలో మంత్రి జనార్దన్‌రెడ్డి కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కర్నూలులో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో మంత్రి టీడీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు రక్తదానం చేశారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆయుర్ దేవత హెూమం నిర్వహించారు. వేద పండితులు చంద్రబాబుకు ఆశీస్సులు అందించారు. ఒంగోలు తెలుగుదేశం



కార్యాలయంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌లు కలిసి కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కనిగిరిలోని కమ్యూనిటీ వైద్యశాలలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

### 'అనితర సాధ్యుడు - నా మిత్రుడు చంద్రబాబుకి పుట్టినరోజు శుభాకాంక్షలు'

గుంటూరులో జరిగిన సీఎం పుట్టినరోజు వేడుకల్లో జిల్లాకు చెందిన టీడీపీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నేతలు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా తిరుమలలో ఒక రోజు అన్నదాన నిమిత్తం 44 లక్షల రూపాయలను భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ విరాళంగా అందజేశారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చంద్రబాబు ఫొటో గ్యాలరీ అందరినీ ఆకట్టుకుంది. బుద్దా వెంకన్న ఆధ్వర్యంలో చంద్రబాబు భారీ కటౌట్ ఏర్పాటు చేసి కేక్ కట్ చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పేద మహిళలకు చీరలు దివ్యాంగులకు బియ్యం, నిత్యావసరాలు, పండ్లు మంత్రి అందజేశారు. కాకినాడ జిల్లా జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో సరిగ్గా అర్ధరాత్రి 12 గంటలకు 75 కిలోల కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. హెూం మంత్రి అనిత ప్రత్యేక పూజలు: రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కేక్ కట్ చేసి, చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనేకచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనకాపల్లి జిల్లాలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో హెూం మంత్రి అనిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేశారు. సాలూరు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో మంత్రి సంధ్యారాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ శ్రీకాకుళంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యకర్తలు, నాయకులు రక్తదానం చేశారు. శ్రీకాకుళం జిల్లా అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు చంద్రబాబు కుటుంబసభ్యుల గోత్ర నామాలతో సూర్య నమస్కారాలు చేయించారు.

### వారం రోజుల పాటు వేడుకలు

చంద్రబాబు 75వ పుట్టినరోజు వేడుకలను విదేశాల్లోని ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. జర్మనీలోని హాంబర్గ్ నగరంలో ఉంటున్న తెలుగువారు ఎన్ఆర్ఐ టీడీపీ జర్మనీ విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు వివిధ నగరాల్లో వేడుకలను నిర్వహించనున్నట్లు ఎన్ఆర్ఐ టీడీపీ ప్రతినిధులు తెలిపారు. సింగపూర్‌లో సైతం చంద్రబాబు పుట్టినరోజును ఆయన అభిమానులు జరుపుకున్నారు. దేశ రాజధాని దిల్లీలో టీడీపీ నేతలు చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కూతురి వివాహానికి హాజరైన ఉప్పల్ కురుమ సంఘం నేతలు గొరిగే మల్లేష్ కురుమ, రేవు కృష్ణ, చిందం వెంకటేష్, ఐలయ్య బండ లక్ష్మణ్ తదితరులు.
*–హైదరాబాద్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):*

## వినాయక నగర్ ప్లాట్స్ ఓనర్ అసోసియేషన్ ఏర్పాటు



**చంద్రగిరి, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల తాసిల్దార్,ఎంపీడీఓ కార్యాలయానికి ఎదురుగా ఉన్న ప్లాట్స్ యజమానులు కలిసి ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో వినాయక నగర్ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేశామని రవిచంద్ర అన్నారు. సమావేశానికి 85 మంది హాజరు కావడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం ప్లాట్ డెవలప్మెంట్ కోసం చర్చించి,తదుపరి సమావేశం మే 4వ తేదీ నిర్వహిస్తామని, ప్రతి ప్లాట్ యజమాని హాజరు కావాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో రవిచంద్ర, రమణ, జనార్ధన్, బాలయ్య నాయుడు,నాగేశ్వర్ రావు,మనోహర్ నాయుడు, ప్లాట్ ఓనర్స్ పాల్గొన్నారు.

## నాణ్యతకే వినియోగదారుల ప్రాధాన్యత

### కార్పొరేటర్ బండారు శ్రీవాణి



**రామంతాపూర్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** రామంతాపూర్ ప్రధాన రహదారిలో ఔత్సాహికులు సాయిరామ్. ప్రియా యాదవులు ఏర్పాటు చేసుకున్న రామయ్య ఉడిపి హోటల్ ను డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి వస్తువు నాణ్యత గానే ఉంటే వినియోగదారులు వాటికే ప్రాధాన్యత ఇచ్చి కొనుగోలు చేస్తున్నారన్నారు. యువత ఉద్యోగుల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధితో వ్యాపారాలు వస్తు తయారీ యూనిట్లు ఇతర సర్వీస్ సెంటర్లు ప్రారంభించి మరో పదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆమె సూచించారు. నాణ్యతతో పాటు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు తయారు చేస్తేనే హోటల్ కు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివరాం కామేష్ నారాయణదాసు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

### బాధితుడికి చెక్కును అందజేసిన మాజీ కౌన్సిలర్ రవి నాయక్



**మహేశ్వరం, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** పేదలు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని మాజీ కౌన్సిలర్ రవి నాయక్ అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని హర్షగూడ కు చెందిన పి. జయమ్మ గత కొన్నాళ్ల క్రితం ఆరోగ్య సమస్యల వల్ల ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకున్నాడు. ఖర్చు అధికంగా కావడంతో ఆర్థిక పరిస్థితుల కారణంగా స్థానిక మాజీ కౌన్సిలర్ రవి నాయక్ ను సంప్రదించారు. ఆయన ఎమ్మెల్యే సబితా రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించాడు. వచ్చిన రూ. 36 వేల చెక్కును ఎమ్మెల్యే సబితా రెడ్డి ఆదేశాల మేరకు ఆ కుటుంబ సభ్యులని కలిసి అందజేశారు. చెక్కును అందుకున్న వారు రవి నాయక్ కు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



పోచారం మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీ పొచమ్మ ,శ్రీ రేణుక ఎల్లమ్మ ల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, చామకూర మల్లారెడ్డి,పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కవెంకట్ రెడ్డి, పోచారం మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్యానాయక్, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, ఘట్కేసర్ బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, చామకూర భద్రారెడ్డి, తదితరులు కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది.
*–ఘట్కేసర్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):*

# ఇల్లందులో భూ భారతిపై అవగాహన సదస్సు

### హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్



**ఇల్లందు, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన భూ భారతి చట్టం ద్వారా రైతాంగ సమస్యలకు పరిష్కారం చూపుతోందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం పంచాయతీలో ఎస్.ఎస్ గార్డెన్ నందు భూ భారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతాంగ భూ సమస్యలు పరిష్కారానికి గతంలో సరైన చట్టం లేక రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. ప్రస్తుత భూభారతి చట్టంలో రైతులు తమ భూ సమస్యలకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు ఉన్న సత్వరమే పరిష్కారం అయ్యే విధంగా భూభారతిలో అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. రైతులకు అందించే పాస్ పుస్తకాలలో రైతులకు సంబంధించిన భూమి మ్యాప్ సైతం పొందపరచడం జరుగుతుందని దీనివల్ల ఒకే స్థలాన్ని పలువురికి అమ్మే మోసపూరిత వ్యక్తులకు చెక్ పడనుందని అన్నారు. భూ భారతి చట్టంతో ఆదివాసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని.భూభారతి ఆదివాసి చట్టాలకు అనుగుణంగా భూభారతి పోర్టల్ ను రూపొందించడం జరిగిందని అన్నారు. రైతులు ఎటువంటి అపోహాలకు పోవద్దన్నారు. భూ సమస్యలు మార్పులు చేర్పులు, మ్యుటేషన్, ఇతర సమస్యలకు ఈ భూభారతి చట్టం పరిష్కారం చూపుతుందన్నారు. ఈ చట్టం రైతులకు మాత్రమే కాదని అధికారులకు కూడా ధైర్యం ఇచ్చిందన్నారు. భూ సమస్య ఏదైనా నాలుగు అంచెల్లో పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ చట్టంపై ఎమ్మెల్యేతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధు, డి ఎల్ పి ఓ రమణ, తాసిల్దార్ తోట రవికుమార్, ఎంపీడీవో దన్ సింగ్ ఇల్లందు మండల రైతులు, మండల మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, మండల నాయకులు, పట్టణ నాయకులు,యువజన విభాగం, మహిళా విభాగం, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జల్పల్లిలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ



**మహేశ్వరం, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవడానికి అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలియజేయడానికి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పై ర్యాలీ కార్యక్రమం నిర్వహించినట్లు జల్పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ జహంగీర్ తెలిపారు. జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేటలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశపు స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి, మన రాజ్యాంగం అందించిన సమానత్వం న్యాయం వంటి విలువలను గౌర వించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ద్వారా ప్రజలకు మహాత్మా గాంధీ శాంతి సందేశం, అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం, మన రాజ్యాంగంలోని విలువలను ప్రజలకు తెలియజేయడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, మన రాజ్యాంగ విలువలను రక్షించేందుకు ప్రజల సహకారం అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జింకల రాధిక శ్రవణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకింది నవీన్ గౌడ్, అబ్దుల్లా భారీ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా బోడేపూడి వైద్య శిబిరం

### 118 నెలలుగా వైద్య శిబిరం నిర్వహిస్తున్న సిపిఎం



**వైరా, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆద్వర్యంలో ప్రతి నెల మూడవ ఆదివారం సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపూడి వేంకటేశ్వరరావు భవనం నందు నిర్వహించే బోడేపూడి కళానిలయం వైద్య శిబిరాన్ని ఆదివారం 118వ నెల విజయవంతంగా నిర్వహించారు. వైరా పట్టణ సిపిఎం పార్టీ బోడేపూడి వైద్య శిబిరం ద్వారా గత 118 నెలలుగా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులకు నెల రోజులకు సరిపడా మందులను 100 రూపాయలకు అందిస్తున్నారు. ఆదివారం బోడేపూడి వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు బృందం ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. 118 నెలలుగా బోడేపూడి వైద్య శిబిరం డాక్టర్ల బృందం ప్రతి నెలా క్రమం తప్పకుండా బోడేపూడి వైద్య శిబిరం విజయవంతంగా ముందుకు సాగుతూ వేలాది మంది పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి రోజూ వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించ వచ్చునని అన్నారు. షుగర్, బిపి మందులు దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని సూచించారు. ఎండల తీవ్రత పెరుగుతున్నదని బీపి, సుగర్, గుండె, ఇతర అనారోగ్య లక్షణాలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎట్టిపరిస్థితుల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు బయట ఎక్కువగా తిరగవద్దని, రోజువారీగా తగినన్ని చల్లని మంచినీరు ఎక్కువగా తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి వైద్య శిబిరం బాధ్యులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, మోహనరావు, అనుమోలు రామారావు, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాదరావు, హరి వేంకటేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ, కంభంపాటి సత్యనారాయణ, పాసంగులపాటి చలపతిరావు, ఐలూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం శ్రమించే నేత చంద్రబాబు

### పాకాలలో ఘనంగా జన్మదిన వేడుకలు



**చంద్రగిరి, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** పాకాల మండలం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం వేడుకలను టిడిపి నాయకులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాకాల జడ్పిటిసి నంగా పద్మజ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ కె.సుధాకరయ్య, అధ్యక్షుడు బోయపాటి నాగరాజు నాయుడు, టిడిపి నాయకులు కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టి సంబరాలు చేసుకున్నారు. ముందుగా భారీ బాణసంచా పేల్చి, ఆనందోత్సవాల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుదీర్ఘంగా 40 ఏళ్లకు పైగా రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఇబ్బందులు,రాష్ట్ర ప్రజల కోసం,అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచించే మహోన్నత వ్యక్తి మన నారా చంద్రబాబునాయుడు అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని నిరంతరం రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న,లక్ష్యంతో వివిధ సంస్థల ప్రతినిధులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిస్తూ ఉద్యోగ భద్రత కల్పిస్తూ,ముందు చూపుతో వెళ్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజన్ 2047 ను పెట్టి దేశంలోనే ఆంధ్ర రాష్ట్రాన్ని మొదటి స్థానంలో ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పాకాల పట్టణ అధ్యక్షుడు దేవరింటి మోహన్ చౌదరి,మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి,కృష్ణమనేని సావిత్రి,మాజీ మండల అధ్యక్షుడు మండలపు వెంకటేష్ బాబు,కనకరాజు,బొల్లినేని మహేష్, కొంగర, అనంతనేని బాలాజీ నాయుడు,కనుమూరు సురేష్ నాయుడు, అనంతనేని బుల్లి నాయుడు, ఆనంద నాయుడు,రెడ్డి ప్రసాద్, ఈశ్వర్ చౌదరి,వల్లివేడు సతీష్ రెడ్డి, సి.అమర్నాథ్ రెడ్డి,పాటూరు మోహన్, జయ ప్రకాష్,మోహన్ గాంధీ, షాజహాన్ భాష,మీనా, నందీశ్వరి, బద్రి, మురళీ, బి.శివ, సురేష్, రమేష్, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ కురుమ సంఘం నూతన కార్యవర్గం




**ఉప్పల్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** ఉప్పల్ జోన్ కురుమ సంఘం ఎన్నికల అధికారి డాక్టర్ కంకల ఎలేందర్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఉప్పల్ డివిజన్ కురుమ సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులుగా మోటే నరసింహ కురుమ, ఉపాధ్యక్షులుగా కొండ్రు హనుమంతు కురుమ, గొరిగె సత్తయ్య కురుమ, ప్రధాన కార్యదర్శిగా కంచర్ల పరుశురాం కురుమ, సంయుక్త కార్యదర్శులుగా బండ లక్ష్మయ్య కురుమ, కరికే నాగరాజు కురుమ, కోశాధికారిగా కర్రీ రాజు కురుమ, సభ్యులుగా గొరిగ మల్లేష్ కురుమ, జెన్ని రఘు కురుమ, చిందం వెంకటేష్ కురుమ, బండారి మంజుల కురుమ, కిమిడి ఇందిరా కురుమ, గోరిగె బీరప్ప కురుమ, గొరిగి దేవేందర్ కురుమ, ఎర్ర రాజు కురుమ తదితరులు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు గొరిగే రమేష్ కురుమ, రాష్ట్ర కార్యదర్శి, హైకోర్టు న్యాయవాది గొరిగే మల్లేష్ కురుమ, జోన్ అధ్యక్షులు రేవు కృష్ణయ్య కురుమ, ఉపాధ్యక్షులు గొరిగే పెద్ద మల్లేష్ కురుమ, వెలుగుట్ట చైర్మన్ జన్ని రఘు కురుమ, ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేష్ కురుమ, సలహాదారులు గొరిగే ఐలయ్య కురుమ, చిందాల శ్రీశైలం కురుమ, బర్ల కృష్ణ కురుమ, కొల్లు లక్ష్మీ కురుమ, బట్కిరి బీరప్ప కురుమ, కొల్లు ఐలయ్య కురుమ, కొల్లు బాలరాజు కురుమలు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య జ్ఞాపకార్థం వన మహోత్సవం



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** ప్రకృతి ప్రేమికుడు, వనజీవి రామయ్య జ్ఞాపకార్థం ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. యాదగిరిగుట్ట మండలం బహుపేటలో ఎం.నరసయ్య మొక్కలను నాటి రామయ్య సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ ఒక మనిషి కోటి మొక్కలు నాటి ప్రపంచ రికార్డు సృష్టించి మనందరికీ ఆదర్శంగా నిలిచాడని అన్నారు. దేశంలో ఉన్న కోట్లాదిమంది ప్రజలు ఒక్కొక్కరు ఒక్క మొక్కను నాటిన కోట్లాది మొక్కలు వృక్షాలుగా అవతరిస్తారని అన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత రామయ్య ఆశయాలను, ఆదర్శాలను భవిష్యత్తు తరాలకు అందించాలంటే పర్యావరణాన్ని కాపాడటానికి మొక్కలు నాటడమే ఏకైక మార్గమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి మనిషి సంవత్సరానికి ఒక మొక్కనైనా నాటి దాని సంరక్షణను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డైరెక్టర్లు కే. వెంకటేశ్వర్లు, కోలా బాబురావు, జైపాల్ రెడ్డి, విక్రమ్, శ్రావణ్ రెడ్డి,పుష్పలత, సురేష్, రాజు రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఊకే ప్రభాకర్ కు ఎమ్మెల్యే నివాళులు



**ఇల్లందు, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలం సుదిమళ్ళ గ్రామ పంచాయితీ హనుమంతులపాడు. ఊకే ప్రభాకర్ దశదిన కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.ప్రభాకర్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాయం పాపయ్య కల్తి పద్మ, మండల రాము, పూనెం సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో బీరప్ప ఆలయ నూతన కార్యవర్గం




**మల్లాపూర్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** మల్లాపూర్ శ్రీ శ్రీ అక్క మహంకాళి, కామరాతి సమేత బీరప్ప స్వామి గుడి కమిటీ చైర్మన్ గా జెట్టా శ్రీశైలం,వైస్ చైర్మన్ లుగా వస్పరి శ్రీనివాస్, కంది రాములు జనరల్ సెక్రటరీ గా వనకాల వీరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లు గా కొక్కలకొండ రవి,శీతాల ఐలయ్య, చీర జంగయ్య,సూర్ణం శివ సంయుక్త కార్యదర్శులుగా బుగ్గ గణేష్, సూర్ణ కొట్టి,దొడ్డి నర్సింహా,గోవింద్ రవీందర్, ప్రచార కార్యదర్శిగా బెల్లం కుమార్, మేకల నర్సింహా,బొడ్డు బుచ్చేందర్,గోరకంటి యకరాజు కోశాధికారిగా చిరునాగుల వీరేష్ సలహాదారులుగా వస్పరి చంద్రయ్య, తాటిపెల్లి కొమురయ్య,కంది నర్సింహా, జల్లి శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గా వనకాల నవీన్, బర్మా స్వామి, జోగు రాంచేందర్, చిగుళ్ల రాజు ఇరుమాళ్ళ నాగరాజు,తాటిపెల్లి యాదగిరి, బెల్లం సంపత్,బట్టు పరశురామ్, జోగు వెంకటేష్,కొక్కలకొండ ఉపేందర్, ముత్తా శ్యామ్ సుందర్ కాకర్ల కుమార్, కొక్కలకొండా ఉపేందర్ శెట్టి మల్లేష్,వస్పరి సంపత్ లు ఎన్నికయ్యారు.

## గాలివానతో విరిగిపడ్డ చెట్లు



**వలిగొండ, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లో వర్షం బీభత్సం సృష్టించింది ఆదివారం సాయంత్రం భువనగిరి చిట్యాల ప్రధాన రహదారి టేకుల సోమవారం గ్రామంలో ఈదురు గాలులతో చెట్లు రోడ్డుకు అడ్డంగా విరిగిపడడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న వలిగొండ ఎస్సై యుగేందర్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని జెసిబి సహాయంతో రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించారు.





తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా చిలుకానగర్ లోని బీరప్పగడ్డ లోని టీడీపీ కార్యాలయంలో పబ్బతి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నారా చంద్రబాబు నాయుడుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు జాల శ్రీనివాస్, ఓబయ్య, జంగారెడ్డి, నర్సిరెడ్డి, రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

*–చిలుకా నగర్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):*

## దాతర్ పల్లిలో ఐకెపి సెంటర్ ను ఏర్పాటు చేయాలి



**తూప్రాన్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** దాతర్ పల్లి గ్రామంలోని ఐకెపి సెంటర్ గత మూడు సంవత్సరాల నుండి పరిసర గ్రామాల రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని దాతరపల్లి గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది, కానీ ఈసారి ఐకెపి సెంటర్ ను ఏర్పాటు చేయలేదని గ్రామం పరిధిలోని రైతులు వారి ఆవేదన వ్యక్తం చేశారు. పరిధిలోని రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండాలని ప్రతి గింజ ప్రభుత్వం తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది, ఇందుకుగాను రైతులకు ఇబ్బందులు చోటు చేసుకోకుండా ప్రభుత్వ అధికారులు స్పందించి ఐకెపి సెంటర్ ను ఏర్పాటు చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ఏసు ప్రభు పునరుద్దాన దినోత్సవం



**తూప్రాన్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని సిఎస్ఐ. చర్చ్ లో ఏసుక్రీస్తు పునరుద్దాన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాస్టరేట్ ప్రెస్ బీటర్ ఇంచార్జ్ పి వసంత్ కుమార్ సందేశానిస్తూ ఏసు ప్రభువుల వారు సిలువలో మరణించి మృత్యువును జయించి తిరిగి లేచాడని మరణపు ముల్లును విరిచాడని ఇందుకుగాను పునరుద్దాన దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగు తుందన్నారు, తండ్రియైన దేవుడు తనకు అప్పగించిన పనిని సంపూర్తి చేసి సిలువలో మరణించి దేవునికి మరణము లేదని నిరూపించడం జరిగిందన్నారు. తండ్రి అయిన దేవుడు ఆయనలో మమేకమై ఉన్నాడని, ఆయన మనలో మమేకమై నిలుచున్నాడని, పరిశుద్ధాత్మ ఆధారణలో అందరూ ఉన్నారని తెలిపారు. ఇందులో వీణ వసంతకుమార్, సెక్రెటరీ బెన్ని, సంఘ పెద్ద సంతోషయ్య, నాయకురాలు విశ్వసమ్మ, కమిటీ మెంబర్ సర్గల స్వామి, ఉమెన్స్ సెక్రెటరీ కిరణ్మయి ప్రవీణ్, స్టువర్డ్ దేవయ్య, సువర్డ్ జానీ, డేవిడ్, సుధా, మహిళలు, చిన్నారులు పాల్గొని విజయవంతం చేశారు.

## కొలిమిగుండ్లలో చంద్రబాబు జన్మదిన వేడుకలు



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి సీనియర్ నాయకులు నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వి ఆర్. లక్ష్మిరెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆదివారం నాడు ఘనంగా జరుపుకున్నారు. టిడిపి నాయకులు నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వి ఆర్ లక్ష్మిరెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి ఇంకా నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే నాయకుడు ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోటపాడు శివారెడ్డి, మూలే హుస్సేన్ రెడ్డి, గొంగటి నారాయణరెడ్డి, అంబటి వివేక్ రెడ్డి, నాగార్జున రెడ్డి, బొట్టు స్వామి, టైలర్ వెంకట్రాముడు, శేఖర్, పుల్లయ్య, మందా విజయ్, చంద్రశేఖర్ రెడ్డి, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు

### లోకేశ్వరం ఎస్ఐ.జి.అశోక్



**లోకేశ్వరం ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** మండలంలోని మన్మధ ఎక్స్ రోడ్ వద్ద ఆదివారం పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని, మైనర్లు వాహనాలు నడిపితే జరిమానాతో పాటు శాఖపరమైన చర్యలు తప్పవని పోలీసులు సూచించారు. ఈ వాహనా తనిఖీలలో ఏఎస్ఐ దిగంబర్ , కానిస్టేబుల్ సిబ్బంది ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నిజాంపేట్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** నిజాంపేట్ మండల పరిధిలోని జాంబికుంట గ్రామం లో శ్రీ కేతకి సంగమేశ్వర ఎఫ్ పిఓ వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ దొడ్డు రకం వడ్లకు కనీస మద్దతు ధర రైతు అకౌంట్లో జమవుతాయని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ అంటే రైతుల సంక్షేమ పార్టీ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని రైతులు పండించిన చివరిగింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ వలన రైతులు ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని ధరణి పోర్టల్ మొత్తం తప్పుడు తడకలుగా ఉన్నాయని దాన్ని సరిచేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ భారతి తీసుకొచ్చారుఅన్ని అలాగే భూ భారతి ద్వారా కొన్ని ఏళ్ల భూమి సమస్యలు పరిష్కారం అయ్యేందుకు సులువుగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు అదేవిధంగా రైతులకు రైతు రుణమాఫీ చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్ పి ఓ చైర్మన్ లింగారెడ్డి ఎంపీడీఓ సంగ్రామ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాధాకృష్ణ సెట్ మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి జలా శంకర్ పత్తి గారి శ్రీకాంత్ వ్యవసాయ అధికారి వంశీకృష్ణ నరసింహారెడ్డి సాయ గౌడ్ అనిల్ రెడ్డి నవాబ్ పటేల్ సీఈఓ హనుమంత్ అకౌంటెంట్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఆధునిక వైద్యం అందించా ల్లన్నదే లక్ష్యం





### సిఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం: ఎంపీ.డా.బైరెడ్డి శబరి

**నంద్యాల, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** నిరుపేదలకు ఆధునిక వైద్యం అందించాల్లన్నదే లక్ష్యమని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివచరణ్ రెడ్డిలు అన్నారు. నందికొట్కూరు నియోజకవర్గం కొణిదేల గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డిల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం నిర్వహించచారు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా వైద్య శిబిరం వద్దనే టీడీపీ నాయకులు, బైరెడ్డి అభిమానుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి సీఎం చంద్రబాబుకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి తదితరులు శుభాకాంక్షలు చెప్పారు. ఉచిత వైద్య శిబిరంలో హైదరాబాద్ కు చెందిన వివిధ విభాగాల వైద్య నిపుణులు డాక్టర్ సోమేశ్వరరెడ్డి, డాక్టర్.కె.ఎస్.సోమేశ్వరరావు, డాక్టర్ జితేందర్ జైన్, డాక్టర్. బి. అనుషా, డాక్టర్. మల్లికార్జున, డాక్టర్. జగన్మోహన్ రెడ్డి, డాక్టర్ బైరెడ్డి శబరి, డాక్టర్ శివ చరణ్ రెడ్డిలు రోగులకు వైద్య సేవలు అందించారు. రక్తం, గళ్ళ, బి.పి.,షుగర్ తదితర పరీక్షలు కూడా ఉచితంగా అందించారు. కొనిదేల, నాగటూరు, బిజినేముల, నెహ్రూ నగర్, ఎల్లాల, వనములపాడు, లక్ష్మాపురం, పగిడ్యాల, పాత, కొత్త ముచ్చుమర్రి గ్రామాల నుంచి వందల సంఖ్యలో రోగులు ఎంపీ శబరి ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంకు వచ్చారు. వైద్య శిబిరంకు వచ్చిన పేద రోగులకుకు పరీక్షలు, ఉచితంగా అవసరమైన మందులు, భోజన వసతులు కల్పించారు. కర్నూలు సుశీల నేత్రాలయం వైద్య బృందం, చిన్న పిల్లల వైద్య బృందాలు రోగులకు వైద్య సేవలు అందించారు.

# పుత్లిబౌలి ఉప్పల్ బస్ స్టాప్ లో ఆటో డ్రైవర్ల ఆగడాలు

### ప్రయాణికులు నిలబడడానికి చోటు కరువు

### పట్టించుకోని ఆర్టీసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు

**అంబర్ పేట, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** కోఠి పుత్లిబౌలి చౌరస్తా సమీపంలోని ఉప్పల్ బస్ స్టాప్ లో ప్యాగో ఆటోల ఆక్రమ పార్కింగ్ తో ప్రయాణికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గోల్నాక, అంబర్ పేట, రామంతపూర్, ఉప్పల్ కు వెళ్లే ప్రయాణికులు ఈ బస్ స్టాప్ లోనే ఆర్టీసీ బస్సులెక్కి తమ గమ్య స్థానాలకు చేరుతుంటారు. అయితే ఈ బస్ స్టాప్ లో కొందరు ప్యాగో ఆటోలను ఆక్రమంగా పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ప్రయాణికులు నిలబడడానికి చోటుండడం లేదు. దీనికి తోడు ప్యాగో ఆటోల ఇంజన్లను స్టార్టింగ్ లోనే పెడుతుండడంతో డీజిల్ నుంచి వచ్చే కాలుష్యం ప్రయాణికులను మరిన్ని అవస్థలకు గురిచేస్తుంది. ఈ విషయాన్ని అక్కడ విధుల్లో ఉన్న ఆర్టీసీ సిబ్బంది గమనిస్తున్న ప్యాగో ఆటోలను అక్కడి నుండి వెళ్ళమని చెప్పడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ బస్ స్టాప్ లో ప్యాగో ఆటోలను ఆక్రమ పార్కింగ్ చేస్తున్నారని, దీనిపై



ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై డ్రైవర్లు దాడులకు తెగబడుతున్నారని వారు అంటున్నారు. ఈ బస్ స్టాప్ కు ఎదురుగానే పుత్లిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ, ఆక్రమంగా పార్కింగ్ చేస్తున్న ప్యాగో ఆటోల పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# ఏది నిజం అనే అంశంపై లఘు చిత్రం ప్రదర్శన



### సమాజంలో మానవ హక్కులు కల్పించడం కోసం కార్యక్రమం

**హైదరాబాద్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** హైదరాబాద్ మైత్రి క్రియేటర్స్ సమర్పించు ఏది నిజం అనే అంశంపై లఘు చిత్రంను హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సహకారంతో సీనివారం అనే కార్యక్రమంతో లఘు చిత్ర ప్రదర్శన జరిగింది. ముఖ్య అతిథులుగా జబర్దస్త్ అప్పారావు, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ శ్రీరామమూర్తి పాల్గొన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ సమాజంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. వాటిని ఎదుర్కోవడానికి మానవ హక్కులు కల్పించడం జరిగింది. వాటిని ఆధారంగా చేసుకొని ఈ సినిమాను అద్భుతంగా తీయడం జరిగింది. ఇప్పుడు సమాజం లో హక్కులను అణిచివేస్తూ, కనీసం సాటి మనుషులను మనిషిలాగ కాకుండా హీనంగా చూస్తూ, చదువు హక్కు, జీవించే హక్కు, సమానత హక్కు, ఓటుహక్కు ఇలా ఎనిమిది మానవ హక్కుల గూర్చి అత్యంత అద్భుతంగా చిత్రికరించారు. డైరెక్టర్ సుధాకర్ రేకల నటి నటులు నీలం నరేష్ డైరెక్టర్ యాక్టర్ శివకుమార్ బగ్గు,బిందు,లక్కి, జోషిక,మనన్,స్వాతి రేఖల రవి శీలం రూపస్ రేఖల కన్న జక్కుల రమేష్ రాంపల్లి అజాద్ శీలం ఫ్యామిలీ, చక్కగా నటించి ప్రేక్షకులను మెప్పించారని పేర్కొన్నారు. ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ గా పవన్ కుమార్, ప్రొడ్యూసర్స్ గా మైదీలి విజయ్, సందీప్ చుక్క, స్పాన్సర్ అనిల్ చల్ల తదితరులు పాల్గొన్నారు.

# ఈడి కార్యాలయం ముట్టడికి తరలిన యువజన కాంగ్రెస్

### రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివశరణ్ రెడ్డి, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ పటేల్ అరెస్టు

**ఉప్పల్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిప్ ఆదేశాల మేరకు తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ నేతృత్వంలో పెద్ద ఎత్తున ఈ డి కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈడీ కార్యాలయం ముట్టడించి, ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేశారు. కేంద్ర పోలీస్ బలగాలు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆకారపు అరుణ్ పటేల్ లను అరెస్టు చేసి బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. విషయం తెలుసుకొని బోయినపలి పోలీస్ స్టేషన్ కి కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ వచ్చి యువజన కాంగ్రెస్ నేతలను పరామర్శించారు. యువజన కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి పలు పోలీస్ స్టేషన్లకు కేంద్ర పోలీసు బలగాలు తరలించారు. ఉప్పల్ నుండి అరెస్ట్ అయిన వారిలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెక్రటరీ సచిన్,



రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు అశోక్, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు వాసు, బిన్నీ, చింటూ, సురేష్, నాగరాజ్, మహేష్, భాస్కర్, భాను తదితరులు ఉన్నారు.



కాచిగూడ డివిజన్ లోని పలు ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదని, వాటికి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని డివిజన్ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ జిహెచ్ఎంసి ఏఈ సౌమ్యను ఆదేశించారు. ఆదివారం కార్పొరేటర్ డివిజన్లో పర్యటించగా, బస్తీ ప్రజలు వీధి దీపాల సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అవసరమైన ప్రాంతాల్లో కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో 24 గంటల పాటు వీధి దీపాలు వెలుగుతున్నాయని, వాటిని ఆఫ్ చేయడం లేదని దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందని ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చారని ఆమె తెలిపారు.

*–అంబర్ పేట్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):*

## భరత్‌నగర్‌లో 1.70 కోట్లతో అభివృద్ధి పనులు

### పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితా రెడ్డి



**ఉప్పల్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ రజితా రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ లోని మురికివాడల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్టుగా చెప్పారు. డివిజన్‌లోని భరత్‌నగర్ మాలబస్తీలో రూ.1.70 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను రజిత రెడ్డి పరిశీలించారు. సకాలంలో పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హరిజనబస్తీలో రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని రజితా రెడ్డి తెలిపారు. ఇవే కాకుండా మరో రూ.1.60 కోట్లతో వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీలను శుభ్రం చేయిస్తున్నట్టుగా చెప్పారు. ఇవే కాకుండా డివిజన్‌లో మిగతా అన్ని కాలనీలలోనూ అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ హరిలాల్ నాయక్, డి.ఈ.వినీల్, ఏఈ మౌనిక, సల్ల ప్రభాకర్ రెడ్డి, గౌరిగే మహేష్, రామ్ రెడ్డి, కృష్ణారెడ్డి, బూత్కూరి మదన్ గౌడ్, కిషోర్, ప్రశాంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,వహీద్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

### బిఆర్ఎస్ రజతోత్సవం సభకు భారీగా తరలి వెళ్లాలి



**మహేశ్వరం, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవం సభకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలి వెళ్లి విజయ వంతం చేయాలని మహేశ్వరం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆంగోతు రాజు నాయక్ అన్నారు. మహేశ్వరం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆంగోతు రాజు నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ నెల 27 ఆదివారం ఛలో వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవం సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చలో వరంగల్ వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ నెల 27 వ తేదీ ఉదయం ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జండా ఆవిష్కరణ చేసుకొని వరంగల్ సభకు బయలు దేరాలని కోరారు. అనంతరం మహేశ్వరం మండల కేంద్రం చేరుకొని బయల్దేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరి గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ పాండు యాదవ్, హనుమగల్ల చంద్రయ్య, కర్రోళ్ల చంద్రయ్య వెంకటేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాయప్ప, నవీన్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మచ్చ బొల్లారంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర



**అల్వాల్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు ఆదివారం మచ్చబొల్లారం డివిజన్ లో కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ ఆధ్వర్యంలో జై బాపు... జై భీమ్...జై సంవిధాన్ యాత్ర నిర్వహించారు. హరిజ బస్తీ, కుమ్మరబస్తీ,జన బస్తీ, రెడ్డి బస్తీలలో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఇంటి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అమ లు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో పీసీసీ డెలిగేట్ చంద్రశేఖర్, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ ఆశోక్, సురేందర్ రెడ్డి, ఉదయ్, భాస్కర్, శ్రీశైలం, సీఎల్ యాదగిరి, సర్వేష్ యాదవ్, సూర్యకిరణ్, సంతోష్ రెడ్డి, సంపత్ యాదవ్, స్వామి,వెంకటేష్, కృష్ణ, దేవ, రఘు, శివ, నవీన్, రాజనర్సింహ,కేబుల్ శేఖర్, వెంకటేష్ గౌడ్, రామ్, నాగేశ్వర్ రావు, మధు, భగీరత్, బల్వంత్ రెడ్డి, వెంకట్, భీమ్, రాజు, సందీప్ రెడ్డి, శివరాజ్, శంకర్, చందు, బుడోయా, యాదగిరి, తరుణ్, అజయ్, రాజేష్, పవన్, నిర్మల, లక్ష్మి,సహదేవ్, దిలీప్,బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**బెల్లంకొండ, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** మండలంలోని అన్ని గ్రామాల్లో సీఎం నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి పి ఎస్ కే మస్తాన్ షరీఫ్ ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి పిఎస్కే మస్తాన్ షరీఫ్, సర్పంచ్ జ్యోతి సముద్రం, ఉప సర్పంచ్ అబ్దుల్ రజాక్, తెలుగు యువత సలాం, నిడమానూరి పిచ్చయ్య, పెద్ద హైమ్, కొండవీటి సలాం, బాజీ, అహ్మద్, కోమటిగుంట ఇబ్రహీం, ముస్తఫా, మాజీ సర్పంచ్ సయ్యద్ జానీ, తమ్మిశెట్టి సత్యనారాయణ, మండల బీసీ అధ్యక్షులు గుంజ గంగారావు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ప్రచురణార్థం/ ప్రసారార్థం: ప్రముఖ కార్మిక, పెన్షనర్ల నాయకులు లంక దుర్గాప్రసాద్ మృతి హెచ్ఎంటి ఉద్యోగుల సంఘం మాజీ నాయకులు, తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఆల్ ఇండియా ఈపిఎస్ పెన్షనర్ల కోఆర్డినేషన్ కమిటీ నాయకులు ఎల్ డి ప్రసాద్ క్యాన్సర్ తో కూకట్ పల్లి హెచ్ఎంటి హిల్స్ ప్లాట్ నెం 655 లో మరణించారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంట్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్ (సీసీజీజీఓఓ) జాతీయ చైర్మన్, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) కార్యదర్శి వి.కృష్ణ మోహన్ ఎల్. దుర్గాప్రసాద్ అకాల మృతికి తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి మరణం పెన్షనర్ల ఉద్యమానికి, ముఖ్యంగా ఈపీఎస్ పెన్షనర్ల ఉద్యమానికి తీరని లోటని శ్రద్ధాంజలి ఘటించారు.

*–కూకట్ పల్లి, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):*

## జూబ్లీహిల్స్ పెద్దమ్మకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బోనం



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సంక్షేమం జరగాలని జూబ్లీహిల్స్ లోని శ్రీ పెద్దమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. అనంతరం వచ్చిన అతిథులకు నాయకులకు మధ్యాహ్నం భోజనం విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, గుడ్డిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజు,నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ బాల్ రెడ్డి,ఏర్పుల కుమార్,లక్ష్మిశ్రీ, మాజీ కౌన్సిలర్లు బుదోళ్ల కావ్య శ్రీరాములు,యాలాల లావణ్య నరేష్,శైలజ, నాయకులు శ్రవణ్ కుమార్,లక్ష్మయ్య, విజయ్ రెడ్డి, శివగంగా, తదితరులు శ్రీ పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నవారిలో ఉన్నారు.

## నారాయణపురంలోవాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి

### పార్లమెంట్ సభ్యులుచామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం



**బచ్చన్నపేట మండలం, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** బచ్చన్నపేట మండలం మండల కేంద్రంలోని నారాయణపురం గ్రామ ప్రజలు బోర్ వాటర్ తో కాలం వెలుదీస్తున్నారు. ఆ వాటర్ తో ఆరోగ్యాలతో నారాయణపురం గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈస్టర్ డే సందర్భంగా భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కులను పాక వచ్చిన సందర్భంగా గ్రామస్తులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఎంపీ నిధుల నుండి సుజలధాత వాటర్ ప్లాంట్ ను నారాయణపురం గ్రామానికి ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేసిన కొంతం సిద్ధార్థ. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎంపీపీ గంధ మల్ల, అశోక్ దీన శరణ్య సంస్థ చైర్మన్ చింతల సాయిబాబా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు కొలనుపాక గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టం సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.

## పెబ్బేరులో చంద్రబాబు జన్మదిన వేడుకలు



**పెబ్బేరు, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకల సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్ రామన్ గౌడ్ ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణంలోని మిట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి ఆదివారం సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్ రామన్ గౌడ్ మాట్లాడుతూ చంద్రబాబు ఒక వ్యక్తి కాదు ఒక వ్యవస్థ అని, ఆయన విజయాలకు పొంగిపోలేదని అపజయాలకు కుంగిపోలేదని అన్నారు. అధికారం ప్రజలకు సేవ చేసేందుకేనని నమ్మిన నేత చంద్రబాబు అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెదేపా అభిమానులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు గోల్డ్ బాలస్వామి, వాకిటి బాలరాజు, నాగేంద్రం యాదవ్,పరుశురాం,ఎల్ల స్వామి, రాఘవేందర్ గౌడ్, నాగరాజు,అఖిల్ చారి తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరులో గాలి బీభత్సం



పెబ్బేరు ఏప్రిల్ 20 (నిఘా న్యూస్): పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి గాలి బీభత్సం సృష్టించింది. దీంతో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ పక్కన పశువుల వైద్యశాల ఎదురుగా ఉన్న రేకుల డబ్బా ఒక్కసారిగా పైకి లేచి పైన ఉన్న విద్యుత్ తీగలకు తగిలి అలాగే నిలబడింది. చుట్టుపక్కల వారు గమనించి వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే వారు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# ఈస్టర్ వేడుకల్లో ఎమ్మెల్యే ఐలయ్య, చామల ప్రార్థనలు



**ఆలేరు, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** లోక రక్షకుడైన యేసుక్రీస్తు పునర్తానం పొందిన పవిత్ర ఈస్టర్ దినోత్సవం సందర్భంగా ఆలేరు మండలం కొలనుపాకలోని మోరియా ప్రార్థనా మందిరంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిలువపై మరణించిన యేసు పునరాత్తను పొందిన ఈస్టర్ దినోత్సవం క్రైస్తవుల మత విశ్వాసంలో ఒక పవిత్ర పుణ్య దినంగా మారింది నూతన ఆశయాలతో జీవితాన్ని కొనసాగించాలని అన్నారు. అనంతరం విద్యావేత్త ప్రగతి స్కూల్ ప్రిన్సిపాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె సోమిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎంపీ ఎమ్మెల్యే కేక్ కట్ చేసి సీట్లును పండ్లు అరటిపండు పంపిణీ చేశారు అనంతరం అన్నదాన నిర్వహించారు. కార్యక్రమంలో కొలనుపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టం విజయేందర్ రెడ్డి ఆలేరు మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్ మండల్ డిసిసి అధ్యక్షుడు అండేం,సంజీవరెడ్డి టీపీసీసీ కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యుడు యాదాద్రి మోగు దెబ్బ జిల్లా అధ్యక్షుడు దూడల రమేష్ గౌడ్ ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు నీలం వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మాజీ జెడ్పిటిసి నీలం పద్మ, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు విజయ జ్యోతి,మాజీ ఎంపీటీసీ ఆరే ప్రశాంతి గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు కాంట్రాక్టు శివకుమార్ ఎన్ఎస్ యు ఐ,నాయకులు బండపల్లి మహేష్ కుమార్ గౌడ్,గంధ మల్ల నవీన్,ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోతే మైసయ్య వానరాశి నరసయ్య బుడగ జంగాల సంఘం కార్యదర్శి వాన రాశి తిరుపతి ఎల్లయ్య నూనె ఉప్పలయ్య వానరాశి పెద్ద యాదగిరి వానరాశి వెంకటయ్య వాన రాశి మహేందర్ పత్తి మైసయ్య కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సభ పోస్టర్ ఆవిష్కరించిన గంగుల




**ఆలేరు, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** ఆలేరు మండలం మండల కేంద్రంలోని కేసీఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర ఈ నెల 27న వరంగల్ లో నిర్వహించే వజ్రోత్సవ సభ గోడ వాల్,పోస్టర్లు ఆవిష్కరించిన ఆలేరు బి.ఆర్.ఎస్ మండల్ పార్టీ అధ్యక్షుడు, గంగుల శ్రీనివాస్ యాదవ్, వారు మాట్లాడుతూ ఈనెల 27న భారత రాష్ట్ర సమితి వజ్రోత్సవాల వేడుకల సభను విజయవంతం చేయాలని ఆలేరు నియోజకవర్గ నుండి 15 వేల మంది కార్యకర్తలను ప్రజలను తరలించాలని వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి గ్రామం నుండి 1000 మంది కార్యకర్తలను ప్రజలను తరలించాలని గంగుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కార్యక్రమం, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లగూడెం మాజీ సర్పంచ్ ఏ,సీ రెడ్డి మహేందర్ రెడ్డి,కొల్లూరు బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట్ పాపిరెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ, శర్బనాపురం, మాజీ సర్పంచ్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిరిగిరి సాగర్ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ ఆలేరు నాయకులు మామిడాల భాను, కట్కూరు గోపి బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అమ్మవారి సంకల్ప దీక్ష





- ఈ నెల 30వ తేదీన అమ్మవారి విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం
- పీఠాధిశులకు ఆహ్వాన పత్రికను అందజేసిన పెబ్బేరు స్వాములు

**పెబ్బేరు, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం గర్భగుడి కింది భాగాన శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారిని ప్రతిష్టించాలనే సంకల్పంతో గత ఆరు నెలలుగా అయ్యప్ప దీక్ష కాలం పూర్తియిన అనంతరం నిత్యం భక్తుల విరాళాలతో వివిధ కార్యక్రమాలు నడుస్తూ ఉన్నాయి. అందులో భాగంగానే శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అమ్మవారిని ప్రతిష్టించుటకు 11మంది భక్తులు, 11 రోజులపాటు సంకల్ప దీక్షను శ్రీశ్రీశ్రీ అంబాత్రయ క్షేత్ర వ్యవస్థాపకులు డాక్టర్ శ్రీశ్రీశ్రీ ఆదిత్యపరాశ్రీ గురువుచే మాల ధారణ వేయించుకొని దీక్ష ప్రారంబించారు. దీక్ష నియమ నిబంధనలు తెలియజేసి, అమ్మవారి మంత్రాలను ఉదయం, సాయంత్రం పూజలు చేయాలని "ఆదిత్య పరాశ్రీ" గురువు సూచించారు. అలాగే యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, నవగ్రహాల ప్రతిష్ట, కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి ఆహ్వాన పత్రికలు అందజేయడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు, అలాగే కర్ణాటక "సిద్ధిలింగ" పీఠాధితులకు వారి సంస్థానంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణ గురుస్వామి, పెబ్బేరు అయ్యప్ప స్వామి ఆలయ గౌరవ అధ్యక్షులు వీరాచారి, ప్రధాన కార్యదర్శి వడ్డే ఈశ్వర్, ఆలయాల అర్చకులు గోవర్ధన చారి, శ్రీనువాసులు, ప్రదీప్,రాజు, శాంతన్న, బాలవర్ధన్,స్వామి,అనిల్,వినోద్,సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుని వైద్యానికి వెస్కో ట్రస్ట్ సాయం



**మల్కాజిగిరి, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి,గుండె సంబంధిత జబ్బుతో బాధపడుతున్న ఓ వయోవృద్ధుని వైద్యానికి వెస్కో ట్రస్ట్ 42,500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసింది. సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరంకు చెందిన మందరపు సీతారామ్ (67) గతంలో మోటార్ మెకానిక్‌గా జీవనోపాధి సాగించారు. గుండె సంబంధిత సమస్యల కారణంగా వృత్తిని వదిలివేసి రెండు సంవత్సరాల క్రితం ఏంజియోప్లాస్టీ శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా, అవసరమైన మందులు సకాలంలో వాడలేక పోయారు. దీని ఫలితంగా గతంలో చికిత్స చేసిన రెండు వాల్వులు దెబ్బ తినడంతో పాటు, మరో వాల్వ్ కూడా పూర్తిగా పని చేయకుండా పోయింది. దీనివల్ల ఆయన ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా మారింది. దీంతో బాధితుడు అత్యవసరంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించు కోవాల్సిన అవసరం ఏర్పడింది. అయితే ఈ పథకం కింద కవర్ కాని అనేక అదనపు ఖర్చులు భారం పడింది. రెండు ప్రధాన హృదయ శస్త్ర చికిత్సల అనంతరం కూడా అవస రమైన మందులు కొనలేని పరిస్థితిలో ఆయన ఉన్నారు. అంతేగాక, రెగ్యులర్ ల్యాబ్ టెస్టులు చేయించుకోవడం కూడా ఆయనకు సాధ్యం కాలేదు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌కు చెందిన నాయకుల ద్వారా బాధితుడు, సాయి రెసిడెన్సి కృష్ణానగర్, భోలక్ పూర్, సికింద్రాబాద్ లోని వెస్కో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావును సంప్రదించాడు. బైపాస్ సర్జరీ తర్వాతి చికిత్సకు కావలసిన ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందచేయాలని ఆయన కోరారు. దీనికి వెస్కో ట్రస్టీలు స్పందించి ఆయన వైద్యానికి అర్థిక సహాయంగా 42,500 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం ఇబ్బంది పడుతున్న సీతారామ్ కు తమ విరాళా లను అందజేసి ఆపన్న హస్తం అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# జగ్గంపేట నుండి తొలి తిరుపతికి పాదయాత్ర




### ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**జగ్గంపేట, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం పురస్కరించు కుని ఆయన ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజు జరుపుకోవాలని, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుతూ జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం, వాసవి క్లబ్, వనితా క్లబ్, వాకర్స్ క్లబ్, వాసవి బీటెక్ సభ్యుల ఆధ్వర్యంలో జగ్గంపేట నుండి పెద్దాపురం మండలం తొలి తిరుపతి వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన ఏకైక వ్యక్తి చంద్రబాబు అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండుసార్లు ముఖ్యమంత్రిగా, విభజన ఆంధ్ర ప్రదేశ్ కి రెండుసార్లు ముఖ్యమంత్రిగా పని చేశారని ఆయన ఒక వెజినరీ నాయకుడని నవ్యాంధ్ర నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఆయన యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఈరోజు దేశ విదేశాల్లో ఐటీ రంగంలో రాణిస్తున్నారు, అంటే దానికి ముఖ్య కారణం చంద్రబాబు తీసుకున్న వెజినరీ నిర్ణయాలేనని ఆయన నాయకత్వంలో విభజన ఆంధ్ర ప్రదేశ్ మళ్ళీ రాష్ట్ర రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అవుతాయని అధ్వాన స్థితిలో ఉన్న రోడ్లన్నీ కూడా చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి అయిన తర్వాతే అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు గా పరిపాలించే చంద్రబాబు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి ప్రతిరూపం శృంగార వల్లభ స్వామి దర్శనానికి వెళు _న్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేటకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



ఈ నెల 27న వరంగల్ లో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబర్ పేట్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి ఏడుపాయల వనదుర్గమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భవానీ, నరేంద్ర ముదిరాజ్, దశరథ్, సాయి, తరుణ్, కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

*–అంబర్ పేట్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):*

## మల్లాపురం కురుమ సంఘం నూతన కమిటీ



**మల్లాపూర్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** మల్లాపూర్ కురుమ సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా బెల్లం బక్కయ్య కురుమ, ప్రధాన కార్యదర్శిగా కంది రాము కురుమ, ఉపాధ్యక్షులుగా చిగుళ్ల రమేశ్ కురుమ, బొడ్డు నాగ మల్లయ్య కురుమ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా చిరునాగుల పాండు కురుమ, శీతాల వెంకటయ్య కురుమ, నాగపురి నర్సింహ కురుమ, సంయుక్త కార్యదర్శులుగా బెల్లం రాజు కురుమ, దొడ్డి నర్సింహ కురుమ, బడికె మహిపాల్ కురుమ, ప్రచార కార్యదర్శులుగా బెల్లం పరమేశ్ కురుమ, మల్గ వేణు కురుమ, కొలుపుల శ్రీశైలం కురుమ కోశాధికారిగా జూకంటి బీరప్ప కురుమ, సలహాదారులుగా సూర్ణం రాజేశ్వర్ కురుమ, చిగుళ్ల శ్రీనివాస్ కురుమ, బండ రాము కురుమ, కార్య వర్గ సభ్యులుగా మోటే పాపయ్య కురుమ, కంది రమేశ్ కురుమ, ఏనుగుల మహేశ్ కురుమ,బండి యాదగిరి కురుమ, శీతాల జంపయ్య కురుమ, సూర్ణ సాంబరాజు కురుమ, శీతాల యాదగిరి కురుమ, గుంటి అనిల్ కురుమ, సాయిల్ల రవి కురుమ, శీతాల నరసింహ కురుమ,వన్నెకాల ఎర్ర అయిలయ్య, శీల శ్రీనివాస్ కురుమ, కొన్నే మహేశ్ కురుమ, బెల్లం మహేశ్ కురుమను ఎన్నుకున్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలకు అందుబాటులో ఉంటాను

### తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్





**వరంగల్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** వరంగల్ 36 వ డివిజన్ చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌడం రవీందర్ కుమారుడు కొద్ది రోజుల క్రితం మరణించగా ఆదివారం వారి నివాసానికి వెళ్లి వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నాపునేని నరేందర్, మాజీ ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రముఖులు యువజన నాయకులు కార్యకర్తలు పరామర్శించారు.

### పార్టీ మనుషులకు కండువా కప్పి...

## చేరికల ప్రకటన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

- తడ్కల్‌లో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ
- రైతు సంక్షేమమే సర్కారు లక్ష్యం : ఎంపీ.సురేష్ కుమార్ శెట్కార్



**కంగ్టి, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** అన్ని విధాలుగా రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ అన్నారు. మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలోని రైతు వేదికలో మార్క్ ఫైడ్ జొన్నల కొనుగోలు కేంద్రాన్ని నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే డా.సంజీవ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. జొన్నలను రూ. 3371 మదత్తు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతుల ఖాతాలోనే డబ్బులు 8 రోజుల లోపే జమ చేస్తామన్నారు. గత ప్రభుత్వం పట్టించుకోలేదని పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక దళారుల అమ్ముకొని తీవ్రంగా నష్టపోయారని సురేష్ శెట్కార్ అన్నారు.

రైతులు పండించిన ప్రతి గింజ రాష్ట్ర ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి కొంటుందన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని వారు అన్నారు. ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డికి అధికారం పోయి ఏం చేయాలో తెలియక గతంలో బీఆర్ఎస్ హయాంలో ఉన్న సర్పంచ్లను అయన అనుచరులను భూపాల్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఇతర పార్టీ నుండి వచ్చినట్లు పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నాడని ఎమ్మెల్యే డా.సంజీవ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో దూసుకొనిపోతుంటే బీఆర్ఎస్ నాయకులకు భయం పట్టుకుందని వారు తెలిపారు. అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



గుండాల మండలం ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడు వ్యక్తిగత, సహాయడిగా పనిచేస్తున్న పంజాల వెంకటేశ్వర్లు గౌడ్ తల్లి అమృతమ్మ గత 20 రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ తో పడిపోవడం జరిగింది. ఆసుపత్రిలో చేర్పించి సర్జరీ చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీనితో ఆదివారం ఆమె మృతి చెందారు.

*ఆలేరు ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):*

## ముమ్మరంగా వాహన తనిఖీలు



**నారాయణపేట, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏ ఎస్ ఐ అంజీలయ్య ఆధ్వర్యంలో అదివారం నారాయణపేట పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది. పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో డ్రంకన్ కండిషన్ తనిఖీ చేసి 4 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ ఏ ఎస్ ఐ ఆంజిలయ్య మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానా తో పాటు జైల్ శిక్ష విధించడం జరుగుతుందని, మద్యం సేవించిన కేసులు పునరావృత్తం అయితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని దాంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## యల్లమిల్లిలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



**గండేపల్లి, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** అలుపెరగని పోరాటయోధుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు 75వ పుట్టినరోజు సందర్భంగా గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లి సీఎం) ఆధ్వర్యంలో స్థానిక సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపించేసి సంబరాలు నిర్వహించారు. ముందుగా టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహం పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రపంచ స్థాయి నాయకుడు చంద్రబాబు అని ఆయన వెజినరీతో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిపూడి వీర వెంకట సత్యనారాయణ, మాదిరెడ్డి కృష్ణార్జున, దేవిశెట్టి బాబ్జి, కనీపే శేషారావు, చీకట్ల నాగరాజు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కారేపల్లి ఘనంగా దుర్గాదేవి వర్ధంతి



**కారేపల్లి, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** మహిళల సమస్యలపై కొండపల్లి దుర్గాదేవి అలుపేరగని పోరాటాలు చేసిందని ఐద్వా కారేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొండెబోయిన ఉమావతి అన్నారు. ఆదివారం కారేపల్లిలో అమరజీవి దుర్గాదేవి 3వ వర్ధంతిని నిర్వహించారు. దుర్గాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే సాయుధ పోరాట యోధుడు కేఎల్ నర్సింహరావుకు సతీమణిగా అండదండలు ఉంటూ ఐద్వాలో కీలక భూమిక పోషించారన్నారు. మహిళ సంఘం నిర్మాణంలో దుర్గాదేవి పాత్ర వెలకట్ట లేనిదన్నారు. ఆమె అనుసరించిన మార్గంలో మహిళ సమస్యల పరిష్కారంకు పోరాటాలు చేద్దామన్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు ఇదిగాని శారద, చిత్తారు రమాదేవి, మేకల మౌనిక, రమ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## జనార్ధన్ రెడ్డికి నివాళులు అర్పించిన రూపానంద రెడ్డి



**రైల్వేకోడూరు, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** రైల్వే కోడూరు మండలం, చియ్యవరం గ్రామానికి చెందిన చియ్యవరం జనార్దన్ రెడ్డి మరణించారని తెలుసుకొని వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి, ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కుటమి నాయుకులు పాల్గొన్నారు.

# రామాంతపూర్ లో కాంగ్రెస్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

**రామంతపూర్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో అమలు చేస్తున్న సన్నబియ్యం పథకం పేదలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతిగా సన్న బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. బిఆర్ అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అదివారం రామాంతపూర్ లోని ఇందిర నగర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి, రామాంతపూర్ డివిజన్ అధ్యక్షులు రఫిక్ ,డివిజన్ కోఆర్డినేటర్ లింగంపల్లి రామకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను, మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ, దాని అనుబంధ సంస్థలు దాడులు చేస్తున్నాయని గుర్తు చేశారు. ఈ దాడులను క్షేత్రస్థాయి నుంచే తిప్పి కొట్టాలని




పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ అంబేద్కర్‌ను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందన్నారు. యువ వికాసం వంటి పథకాలు నిరుద్యోగులకు వరంగా మారుతాయన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుర్వి మురళి గౌడ్, రామంతాపూర్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్, గరిక సుధాకర్, ముత్యాల జంగయ్య,ముత్యాలు బాబు, రాజిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, జలీల్ పాషా, అజమంత్, శామ్యూల్, సందీప్, సతీష్ గౌడ్, బాలరాజ్ భాస్కర్, విజయ్,ఖాసీం గౌడ్,రాంచందర్, అశోక్,జిల్లు, శ్రీధర్, సతీష్, వినేష్, విజయ్, నాగమల్లయ్య, మల్లేష్ యాదవ్, కన్నా యాదవ్, నరేష్ రెడ్డి, రాజు, నాగరాజ్,సచిన్, రాజమౌళి, జంగా రెడ్డి , మహేష్, షాఖీల్, నవీన్, చింటూ,రామకృష్ణ, వినయ్ ,తోట శంకర్, స్వామి, రఘు, సురేష్, ప్రకాష్ విశాల్, ధనుష్, అంబికా, గాయత్రి, శ్రీ లత, శాంతి, అనిత రామాంతపూర్ డివిజన్ సీనియర్ నాయకులు ,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యాటక వలయాలతోనే ఆర్థిక వృద్ధి

**తిరుపతి, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** పర్యాటక వలయాలు పర్యాటక మండళ్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆయా ప్రాంతాలలో ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని పర్యాటక నిపుణుడు చరిత్రకారుడు మైనా స్వామి చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉగాది పురస్కారం అందుకున్న సందర్భంగా తిరుపతి ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన అభినందన సభలో మాట్లాడుతూ రాష్ట్ర స్థూల ఉత్పత్తితోపాటు జాతీయ స్థాయిలో దేశ స్థూల ఉత్పత్తి పెరగడంలో కూడా పర్యాటకం దోహద పడుతుందని వివరించారు. పూర్వ అనంతపురం జిల్లా మడకశిర సమీపంలోని హేమావతి సిద్దేశ్వరాలయం వద్ద నుంచి తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి వరకు ఆలయ పర్యాటక వలయం అభివృద్ధిపై ప్రాథమిక నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సమర్పించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో పర్యాటక వలయాల్లో ఆలయాలు ముఖ్య భూమికను పోషిస్తున్నాయని ఆలయ పర్యాటకం ద్వారా ఆయా ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడి ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని మైనా స్వామి పేర్కొన్నారు. కాణిపాకం, చంద్రగిరి, శ్రీనివాస మంగాపురం,తిరుపతి, తిరుచానూరు, గుడిమల్లం, శ్రీకాళహస్తి, ఒంటిమిట్ట తదితర ఆలయాలను కలుపుతూ సరికొత్త వలయానికి శ్రీకారం చుట్టాలని పర్యాటక శాఖకు విజ్ఞప్తి చేశారు. ఆలయ పర్యాటక వలయాలు పర్యాటక మండళ్లు ఏర్పాటు ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉగాది పురస్కార గ్రహీత పురుషోత్తం నాయుడు మాట్లాడుతూ భక్తి ఆధ్యాత్మికత పర్యాటక రంగాల ప్రచారానికి సాయశక్తుల కృషి చేస్తున్నానని చెప్పారు. ఉగాది పురస్కారాల గ్రహీతలు మైనా స్వామి, పురుషోత్తమ నాయుడు కృషి నేటి తరం జర్నలిస్టులకు ఆదర్శమని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మురళి కార్యదర్శి బాలచంద్ర కొనియాడారు. ఈ కార్యక్రమంలో దినేష్ శ్రీధర్ నగేష్, శ్రీకాళహస్తి గిరి, నేతాజీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ అధ్యాత్మిక భావన కలిగి ఉండాలి



- కాన్యక పరమేశ్వరి ఆలయంలో ఘనంగా సుహాసిని పూజ
- పూజలు నిర్వహించిన మాజీ మంత్రి హరీష్ రావు

**సంగారెడ్డి, ఎప్రిల్ 20 (నిఘా న్యూస్):** ఆధ్యాత్మిక భవన ప్రతి ఒక్కరు కల్గి ఉండాలని రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఆదివారం దిడిగే నగేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో ముఖ్య అతిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాన్యాక పరమేశ్వరి వాసవి మాత ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాసవి మాత భక్తులు ఏర్పటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సేవా భక్తి బావనలో ఆర్య వైశ్యులు ముందుటారని పేర్కొన్నారు. సుహాసిని పూజ మహోత్సవం అందరిని సుభి క్షంగా ఉంచేలా ఆ వాసవి మాతను వేడుకొంటున్నాని తెలిపారు. సనాతన ధర్మ రక్షణ సేవా భావలో అందరు ముందండలన్నారు. గత అయిదేళ్లుగా ఆర్య వైశ్యులకు బి ఆర్ ఎస్ కు మద్దతు నిలుస్తూ, ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారన్నారు. స్థానిక ఏమ్మెల్యే చింతా ప్రభాకర్ ఎన్నికల ముందు ఈ వాసవి మాత ఆలయంలో పూజలు చేసి బీ ఫామ్ పొంది విజయాన్ని సాధించడంలో వాసవి మాత ఆశీస్సులున్నాయని పేర్కొన్నారు. ఈ కాన్యాక పరమేశ్వరి ఆలయంలో కొత్తగా ఏర్పాటైన కల్యాణ మండపం నిర్మాణంపట్ల సంతోషం వ్యక్తపరిచారు పరస్పర సహకారంతోనే సంపద ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత ఉందన్నారు. ఆర్య వైశ్యుల కలసి మెలసి ఉండే గుణాన్ని ఉంటారన్నారు. కేదారినాథ్, హనుమాన్, అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాదలు అందించి సేవా భావనకు మారుపేరుగా నిలుస్తున్నారన్నారు. ప్రతి మూడవ వారంలో సుహాసిని పూజలు నిర్వహిస్తూ, సమాజంలో సానుకూలత నింపు తున్నారన్నారు. మనసులో ప్రశాంతతకు, కుటుంబంలో కలిసిమెలిసి జీవించేందుకు ఆధ్యాత్మికత అవసరం. ఆరోగ్యం మహాభాగ్యం మితాహారం, యోగ వ్యాయామం ప్రతి ఒక్కరికీ అవసరమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆర్య వైశ్యుల మధ్య ఉమ్మడి సంస్కృతి, సంప్రదాయాలకు మరింత బలం చేకూరు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఏమ్మెల్యే చింతా ప్రభాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అపర్ణ పాటేల్ బి ఆర్ ఎస్ నాయకులు చింతా సాయి నాథ్ ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పలమనేరులో చంద్రబాబు జన్మదిన వేడుకలు



**పలమనేరు, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పలమనేరు నియోజకవర్గ శాసనసభ్యులు అమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు చంద్రబాబు జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలమనేర్ ఏరియా ఆసుపత్రిలోని రోగులకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నాగరాజు ఆధ్వర్యంలో పండ్లు రొట్టెలు పాలు పంపిణీ చేశారు. అదేవిధంగా పట్టణంలోని టవర్ క్లాక్ వద్దనున్న క్యాంటీన్ ఎదుట భారీ కేకును కట్ చేసి పలువురికి పంచి పెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వి బాలాజీ,గంగవరం మండలం పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, పలమనేరు రూరల్ పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు,కౌన్సిలర్ కిరణ్ కుమార్, మహిళా విభాగం నాయకురాలు ప్రమీల , స్వాతి లు చంద్రబాబు సేవలను కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిలో చంద్రబాబు పాత్ర కీలకమైందని ఆయన నిండు నూరేళ్లు హాయిగా సుఖ సంతోషాలతో రాణించాలని ఆయన అడుగుజాడల్లో యువత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పట్టణ, గంగవరం మండల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కామిదొడ్డి, తీర్థం గంగమ్మ జాతర్లలో పాల్గొన్న ఎమ్మెల్యే



**పలమనేరు, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** బైరెడ్డిపల్లి మండలంలో ఆదివారం జరిగిన అమ్మవారి పూజలలో పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని తీర్థం గ్రామంలో మూడేళ్ళకోసారి అత్యంత వైభవంగా జరిగే శ్రీశ్రీ ధనకోటి గంగమ్మ జాతర ఆదివారం ఘనంగా జరిగింది. జాతరకు హాజరైన ఎమ్మెల్యేకు గ్రామస్తులు అపూర్వ స్వాగతం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని వేడుకున్నారు. అదేవిధంగా పెద్ద చల్లారిగుంట పంచాయతీ పరిధిలోని శ్రీ కామిదొడ్డి గంగమ్మ జాతర సైతం కన్నుల పండుగగా సాగింది. మండల టీడీపీ నేతలతో కలసి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా అమ్మవారి చల్లని చూపు మనపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి లతో పాటు గంగవరం మండల నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, జనసేన నాయకులు దిలీప్ కుమార్, నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### తడిసిన ప్రతి గింజను కొంటాం

### వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెబ్బేరు, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాలలో ఎక్కడైనా వరి ధాన్యం తడిసిన అన్నదాతలు అధైర్య పడాల్సిన అవసరం లేదని తడిసిన ధాన్యాన్ని సైతం చివరి గింజ వరకు కొంటామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి వనపర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో అకాల వర్షానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని ధాన్యం తడిసిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేయడంతో స్పందించిన ఆయన ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని చివరి గింజ వరకు తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని అన్నదాతలకు భరోసా కల్పించారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు దండులా కదులుదాం

### వైరా నియోజకవర్గ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ



**కారేపల్లి, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభకు కారేపల్లి నుంచి నాయకులు కార్యకర్తలు దండులా కదిలి వచ్చి విజయవంతం చేయాలని వైరా నియోజకవర్గ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వరంగల్ లో ఈనెల 27వ తేదీన నిర్వహించ తలపెట్టిన పార్టీ 25వ ఆవిర్భావ వేడుకలు అంబురానంటరనున్నాయని ఈ వేడుకల్లో మండల ప్రజానీకం పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన పేరుతో ప్రజలను వంచిస్తూ చేతకాని పాలన చేస్తున్నారని ప్రజలు విస్తు పోయారని రజతోత్సవ సభలో కెసిఆర్ ప్రసంగాన్ని వినేందుకు ప్రజలు వేచి చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన తలోగ్గేది లేదని భవిష్యత్తు బారాసదే అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బాణోత్ కుమార్, నాయకులు బత్తుల శ్రీనివాస్,అడపాపుల్లారావు, అంగోత్ మత్రు, శంకర్, ఉద్యమకారుడు జూపల్లి రాము పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ హైదరగూడలో ఆదివారం జరిగిన మల్లికార్జున స్వామి వార్ల కళ్యాణోత్సవం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు కోశిక శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో దేవర శ్రీనివాస్, దొడ్డి శ్రీనాథ్, బన్నె బుచ్చప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అరే భవాని ఒకసారి కరెక్షన్ చెయ్ అమ్మ నల్లింగ్ రమేష్ సోదరులు, మొండ్ర కొమురయ్య, బిట్కూరి కుటుంబ సభ్యులు.

*-అత్తాపూర్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):*



రైల్వే కోడూరు మండలం బొజ్జవారిపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించబడిన శ్రీ సత్యమ్మ తల్లి పొంగళ్ళు మహోత్సవం కు హాజరై అమ్మవారిని దర్శించుకున్నా టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియుకూడ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి, ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కుటమి నాయుకులు పాల్కొన్నారు.

*-రైల్వేకోడూరు, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):*

# మిస్టర్ గోల్డ్ ఓపెన్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్

### ఆల్ ఇండియా గోల్డెన్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డా.ఎలమంచిలి

**తిరుపతి, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** మిస్టర్ గోల్డ్ తమిళనాడు ఓపెన్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ ను ఆల్ ఇండియా గోల్డెన్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ప్రారంభించారని ఆ ప్రకటనలో తెలిపారు, ఆదివారం తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై నగరం నందు మైలాపూర్ లోని మౌంట్ పోర్ట్ ఆడిటోరియం నందు మిస్టర్ గోల్డెన్ తమిళనాడు ఓపెన్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ కు ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా గోల్డెన్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ విచ్చేసి పోటీల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణజాస్ ఇంటర్నేషనల్ ఈ పోటీల్ని స్పాన్సర్ చేయడం చాలా సంతోషమని, మెన్స్




బాడీ బిల్డింగ్ ఉమెన్స్ బాడీ బిల్డింగ్ మెన్స్ క్లాసిక్ ఫిజిక్ మెన్స్ ఫిజిక్ మోడలింగ్ మెన్ మోడలింగ్ ఉమెన్ తో పాటు 55 కేజీల కేటగిరి 60 అలాగే 65, 70 ,75 ,80, 85, 90 కేజీలు కేటగిరి లు ఆ పైబడిన కేటగిరి లకు బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథి ప్రవీణ్ అనంతరం ప్రనోజాస్ ప్రొడక్ట్ ని ఆవిష్కరించారు. మెన్స్ ఫిజిక్, మెన్స్ క్లాసిక్ ఫిజిక్ వివిధ వెయిట్ కేటగిరి తో పాటు మెన్ అండ్ ఉమెన్ మోడలింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు బహుమతులుగా వివిధ కంపెనీల కార్లు ను మోటార్ సైకిల్ ను, అత్యధిక క్యాష్ ప్రైసెస్ బహుమతులుగా ప్రకటించడంతో అనూహ్య స్పందన వచ్చిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ప్రధాన కార్యదర్శి జి వి బాబు మాజీ మిస్టర్ ఇండియా మునియప్పన్, కోశాధికారి దినేష్ కుమార్, కే సురేష్, అనూజ్ సోనీ (మహారాష్ట్ర) నిశర్బాన్ (కేరళ)సత్యం బిజీ బాబు అఖిల్ బాబు గౌరీ శంకర్ (ఒరిస్సా) సత్యం బీ జీ (కర్ణాటక )ఆర్ బి సురేష్ బాబు ప్రనుజస్ ఇంటర్నేషనల్ మేనేజింగ్ ట్రస్ట్ ఈ ఆర్ షణ్ముగం, దినేష్ కుమార్, లక్ష్మీ దినేష్ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

# ఆరోగ్య కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోండి

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీలక్ష్మి



**హైదరాబాద్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** నగరంలోని పానీపూర సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు ప్రత్యేక వైద్య నిపుణులతో నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని పానీపూర ఆసుపత్రి సూపరింటెండెంట్, దంత వైద్య నిపుణులు డాక్టర్ జె. శ్రీలక్ష్మి వెల్లడించారు. వీరితోపాటు దంత సమస్యలతో ఆసుపత్రికి సందర్శించిన వారికి తాను సైతం మెరుగైన వైద్య సేవలు అందించి, దంత సంరక్షణను అనుసరించి వివరంగా అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వారు ప్రస్తావిస్తూ 30 పడకల సామర్థ్యంతో ఈ ఆసుపత్రి కొనసాగుతుందని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు 24 గంటలు అత్యవసర వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు పెంచడానికి కృషి చేస్తున్నామన్నారు. శిశు వైద్య నిపుణులు చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని వివరించారు. అన్ని వ్యాధి నిర్ధారణ పరీక్షలతో పాటు, క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు సైతం చేయడం జరుగుతుందని అన్నారు. సాధారణ ఓపి వైద్య విభాగానికి వచ్చే ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందించి, ఆరోగ్య జాగ్రత్తలను అనుసరించి వివరంగా అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు. మాతా శిశు ఆరోగ్యమే లక్ష్యంగా ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు పెంచడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎండాకాలం కొనసాగుతుంది కావున ఎండలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# పల్లెల్లో సమస్యల పరిష్కారం కోసం పోరాటం

### ఈనెల 22న మండల కార్యాలయం ఎదుట ధర్నా



**కారేపల్లి, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** ప్రభుత్వం పల్లెలకు నిధులు విధిలించక పోవటంతో సమస్యలతో కునారిల్లుతున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు విమర్శించారు. ఆదివారం కారేపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సీపీఐ(ఎం) సర్వేలతో వెలికి తీస్తుందన్నారు. పల్లెలో పారిశుధ్యం పడకేసిందని, అంతర్గత రహదారులు, సైడ్ డ్రైనేజీలు సరిగా లేక జనం అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వ పథకాలు దరఖాస్తులకే పరిమితమైనాయని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక అసంబద్ధంగా జరిగిందని, ఇల్లు లేని వారికి ఇందిర్మఇల్లు రాలేదన్నారు. రేషన్ కార్డులు ఇవ్వక పోవటంతో ప్రభుత్వ పథకాలు అందలేటం లేదన్నారు. రైతు రుణమాఫీ 40 శాతం మందికి ఇవ్వకుండా పూర్తి అయినట్లు ప్రకటించటం విడ్డూరంగా ఉందన్నారు. రైతు భరోసా పూర్తి కాలేదని, ఇందిరమ్మ ఆత్మీయభరోసా ఊసు ఎత్తటం లేదన్నారు. మహిళలకు రూ.2,500 పై మంత్రుల నోటినుండి మాట రావటం లేదన్నారు. సీపీఐ(ఎం) సర్వేలో వెలికి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేనున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా ఈనెల 22న సింగరేణి మండల కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, కే.ఉమావతి, ముండ్ల ఏకాంబరం, అన్నారపు కృష్ణ,కరకపల్లి రాయమల్లు, పాసిన్ని నాగేశ్వరరావు, ఎస్‌కె.బందేలి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ కౌలు రైతుల సర్వసభ్య సమావేశం

### ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు హాజరు

**మొవ్వ, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** మొవ్వ, పామర్రు మండలాల జనరల్ బాడీ మీటింగ్ మొవ్వ మండలం చిన మొత్తేవి గ్రామంలో కామ్రేడ్ అజయ్ భవన్ లో బొల్లా సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు, జిల్లా కార్యదర్శి పంచకల రంగారావు, జిల్లా వ్యవసాయ సంఘం అధ్యక్షులు శీలం నారాయణరావు హాజరైనారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లాలో పంటలు పండించిన రైతాంగానికి గిట్టుబాటు లేక అప్పుల పాలవుతున్నారు అని ముఖ్యంగా కౌలు రైతులు నష్టాలతో ఆత్మహత్యలకు గురవుతున్నారని రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం మద్దతు ధరతో పాటు అన్ని పంటలకు బోనస్ ప్రకటించి రైతాంగాన్ని, కౌలు రైతులను ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం 10 నెలలు గడుస్తున్న ఇంతవరకు కౌలు దారులకు చట్టం రూపొందించ లేదని వెంటనే కౌలు దారు చట్టం రూపొందించి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, అన్నదాత, సుఖీభవ, పంటల భీమా పథకం, తదితర కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు రావడానికి జూన్ నెలలో పెద్ద ఎత్తున కౌలు దారులను రాష్ట్రం మొత్తం సమీకరించి విజయవాడలో పెద్ద ఎత్తున నిరసన చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శీలం నారాయణరావు మాట్లాడుతూ జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కల్పించాలని, ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశంలో షామియానా మరియు మంచినీరు, మెడికల్ కిట్, అందుబాటులో ఉంచాలని ఉపాధి కార్మికులకు రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని, రెండు వందల రోజులు పని దినాలు పెంచాలని కోరారు. గత



మార్చి 31 లోపు పనిచేసిన ఉపాధి కార్మికులకు రావలసిన ఎనిమిది వారాల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఉపాధి కార్మికుల సమస్యలను తెలుసుకునేందుకు ఏప్రిల్ 21 నుంచి 26 వరకు జిల్లాలో అన్ని గ్రామాల్లో పర్యటనలు చేస్తున్నామని ఈ కార్యక్రమంలో ఉపాధి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని అనంతరం మే ఐదవ తేదీన జిల్లాలో ఉన్న ఉపాధి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే నిరసనలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మొవ్వ, పామర్రు మండలాల్లో వివిధ గ్రామాలనుంచి కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు మండల నాయకులు వడ్డీ వెంకటేశ్వరరావు, వి బసవ శంకరరావు, జొన్నలగడ్డ భాస్కరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొడాలి కరుణాకర్, కొడాలి శ్రీనివాసరావు, కొనకళ్ళ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి



- ఆపదలో ఉన్న జర్నలిస్టులను ఆదుకోవాలి
- జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలి
- నాగరాజు సంతాప సభలో టీడబ్ల్యూ జేఎఫ్ డిమాండ్

**హైదరాబాద్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో నిరంతరంగా కొనసాగుతున్న జర్నలిస్టుల ఆత్మహత్యలు,అనారోగ్య మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఫలితంగా అనేక మంది జర్నలిస్టులు ఆర్థిక,ఆరోగ్య సమస్యలతో చనిపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయగాన సభలో జరిగిన దివంగత సీనియర్ జర్నలిస్టు యడ్లపల్లి నాగరాజు సంతాప సభలో ఆయన పాల్గొని నాగరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తుందని ధ్వజమెత్తారు. ఏళ్ళతరబడి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వకపోవడం, సరైన వైద్య ఆరోగ్య సదుపాయాలు కల్పించకపోవడం వల్ల ఎంతో మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకోవడం, అనారోగ్యంతో మరణించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గడిచిన పదేళ్లలో నాగరాజు లాంటి జర్నలిస్టులు వందల సంఖ్యలో చనిపోయారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జర్నలిస్టుల సంక్షేమానికి నూతన పాలసీ తీసుకువచ్చి సంక్షేమ చర్యలు చేపట్టాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అన్ని ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య ఆరోగ్య సదుపాయం కల్పిస్తూ హెల్త్ కార్డులు జారీ చేయాలని, ఆర్థిక,ఆరోగ్య సమస్యలతో ఇబ్బందుల్లో ఉన్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. దాదాపు మూడున్నర దశాబ్దాలకు పైగా జర్నలిస్టుగా వివిధ పత్రికలు, టీవీ చానళ్లలో పనిచేసిన యడ్లపల్లి నాగరాజు నిబద్ధత కలిగిన నికార్సయిన జర్నలిస్టు అని ఆయన కొనియాడారు. ఒకవైపు జర్నలిజం వృత్తిలో విలువలకు ప్రాధాన్యమిస్తూనే మరోవైపు జర్నలిస్టుల సమస్యలపై పోరాడిన నాగరాజు మరణం జర్నలిజం వృత్తికి, జర్నలిస్టులకు తీరని లోటు అని అన్నారు. ఈ సంతాపసభలో సీనియర్ జర్నలిస్టులు, పూర్వం నాగరాజుతో కలిసి పనిచేసిన సహ పాత్రికేయులు ఉప్పు సత్యనారాయణ, జే.పద్మారావు, మోహన్ రావు, జగన్ రెడ్డి, యుగంధర్, పొగాకు బాలకృష్ణ, రమేష్, జీహెచ్ జె హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ యర్రమిల్లి రామారావు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.పాండురంగారావు, ఫోటో జర్నలిస్టులు శ్రీధర్,రహీం, పర్వతాలు తదితరులు పాల్గొని దివంగత నాగరాజుకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత జర్నలిస్టు నాగరాజు క్రమశిక్షణ,నిబద్ధత కలిగిన జర్నలిస్టు అని, ఎవరికీ తలవంచని నిగర్వి అని అన్నారు. నాగరాజు మరణంతో తాము ఓ మంచి జర్నలిస్టు మిత్రుడిని కోల్పోయామని అన్నారు.

# ఇల్లందులో చంద్రబాబు జన్మదిన వేడుకలు



**ఇల్లందు, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం కరెంట్ ఆఫీస్ సెంటర్లో టీడీపీ ఇల్లందు నియోజక వర్గ నాయకులు పుట్టా ఉపేందర్ యాదవ్, క్లింటు రోచ్ ల ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ సృష్టి కర్త అలుపెరగని పోరాట యోధుడు. జనం మెచ్చిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడి 75 వ పుట్టిన రోజు కార్యక్రమాన్ని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. స్థానిక వ్యాపారులకు స్వీట్స్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుట్టా ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి పోటీ చేసే అవకాశం ఉంది కాబట్టి. ప్రతి ఒక్క కార్యకర్త సిద్ధంగా ఉండాలి అన్నారు. అదేవిధంగా 2029 లో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో టిడిపి అధికారం కైవసం చేసుకుంటుందని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. రానున్న రోజులలో తెలంగాణలో కూడా కూటమి ఏర్పడే పరిస్థితిలో ఉన్నాయన్నారు. తెలంగాణలో అధికారం కైవసం చేసుకునె పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గుళ్ళ మొగిలి, అంజి, ఉదయ్, రమేష్, శంకర్,వెంకన్న,ప్రసాద్,సన్నీ, బాలాజీ నగర్ గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు పుట్టా అరుణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరులో చంద్రబాబు జన్మదిన వేడుకలు



**రైల్వే కోడూరు, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** రైల్వే కోడూరు మండలం రాఘవరాజు పురం టిడిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోడూరు నియోజకవర్గానికి చెందిన ఐదు మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, రైల్వే కోడూరు టీడీపీ బాధ్యులు ముక్కా రూపానంద రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# తిరుపతిలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**తిరుపతి, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, కూటమి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు మహిళ నేతలు తిరుపతి టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి రాష్ట్ర ఎంఎం నాయకురాలు వెంకట పుష్పావతి యాదవ్, టిడిపి మహిళలు కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపు కున్నారు. తిరుపతి టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద తిరుపతి టిడిపి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ, రాష్ట్ర మహిళా కార్యవర్గ కార్యదర్శి వెంకట పుష్పావతి యాదవ్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ టిడిపి సీనియర్ నాయకురాలు మాజీ ఎంపీ పనుపాక లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే పరసారత్నం, తిరుపతి పట్టణ అధ్యక్షులు వట్టికుంట శంకర్నారాయణ (చినబాబు) ఊకా విజయ్ కుమార్, మహేష్ యాదవ్ కంకణాల రజినీకాంత్ నాయుడు, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, శ్యాప్ చైర్మన్ రవి నాయుడు, స్థానిక టిడిపి నాయకులు భారీ కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు, ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా అలిపిరి వద్దనున్న గోశాలలో చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని గోశాల వద్ద ఉన్న వేణుగోపాల స్వామికి పూజలు నిర్వహించి అనంతరం గోవులకు దానాను అందించారు. ఈ పుట్టినరోజు వేడుకలలో తిరుపతి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ భవన్ ముట్టడి

**హైదరాబాద్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** కెసిఆర్ ప్రభుత్వం గిరిజన నిరుద్యోగులను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడానికి తీసుకువచ్చిన పథకాన్ని కొనసాగించాలనిగిరిజన విద్యార్థులకు అంబేద్కర్ ఓవర్సీస్ పథకం పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ వి గిరిజన విద్యార్థులు గిరిజన సంక్షేమ భవన్ ముట్టడికి యత్నించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్ మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం గిరిజన విద్యార్థులను, నిరుద్యోగులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో 2020 వ సంవత్సరం నుండి పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ప్రారంభించిన నాటి నుండి ప్రతి సంవత్సరం నోటిఫికేషన్ విడుదల చేసి గిరిజన విద్యార్థులను, నిరుద్యోగులను రాత పరీక్ష నిర్వహించేవారు. ఈ రాత పరీక్ష ద్వారా వందల మంది గిరిజన విద్యార్థులను ఎంపిక చేసి వారిని ఐ ఎస్ బి బెంగళూరు ఇన్స్టిట్యూట్ నందు 6 నెలల పాటు శిక్షణ కార్యక్రమాన్ని అందించేవారు. కెసిఆర్ ప్రభుత్వం చివరిగా 2022- 23 సంవత్సరానికి 200 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం జరిగింది. ఎంపికైన గిరిజన విద్యార్థులకు స్టార్ట్ అప్ కంపెనీ పెట్టుకోవడానికి కోటి రూపాయల రుణ సదుపాయాన్ని కల్పించడం జరిగింది. ఈ కోటి రూపాయల రుణ సదుపాయంలో 50 లక్షలు బ్యాంకుల ద్వారా మరో 50 లక్షలు ప్రభుత్వం



సబ్సిడీ రూపంలో అందించేవారు. గిరిజనులు ఇతర ఉన్నత వర్గాల వారి కంటే ఉన్నత స్థాయిలో పారిశ్రామికవేత్తలుగా ఎదిగి వందల మందికి ఉపాధి కల్పించాలనే ఆశయంతో గౌరవ మాజీ సీఎం, టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ సీఎం ఎస్టీఐ పథకాన్ని తీసుకురావడం జరిగింది. అదేవిధంగా అంబేద్కర్ ఓవర్సీస్ పథకం విదేశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులకు కింద పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని విదేశాలలో ఉన్నత విద్య లభిస్తున్న గిరిజన విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తక్షణమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కెసిఆర్ ఆనవాళ్లను తెలంగాణలో లేకుండా చేయాలనే ఒక దురుద్దేశంతో గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే ఇంతటి గొప్ప పథకాన్ని కొనసాగించకుండా గిరిజనుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని శ్రీను నాయక్ మండిపడ్డాడు. తక్షణమే సీఎం ఎస్టీఐ పథకానికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేసి గిరిజన విద్యార్థులను నిరుద్యోగులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే ఈ పథకాన్ని కొనసాగించాలని లేకుంటే తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని శ్రీను నాయక్ మండిపడ్డారు.



హైదరాబాద్‌లోని హైటెక్స్ కన్వెన్షన్‌లో ఆదివారం జరిగిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కూతురు అలేఖ్య, శివ దినేష్ రెడ్డిల వివాహానికి హాజరై నూతన వధూవరులను మంత్రులు, మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్సీలు ఆశీర్వదించడం జరిగింది.

- ఉప్పల్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):

## దేవాలయ ప్రతిష్టలో పూజలు నిర్వహించి న చిన్న జీయర్ స్వామి





**వరంగల్, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** హన్మకొండ విద్యుత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యుత్ నగర్ గార్డెన్స్ రోడ్ లో ఆదివారం మహా పూర్ణాహుతి శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారిచే మాహాలక్ష్మి గోదా సీతారామచంద్ర గరుడ ఆంజనేయ విష్వక్సేన ధ్వజస్తంభ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాతృమూర్తి నాయిని జయమాల, నాయిని నీలిమ రెడ్డి డాక్టర్ నాయిని గోదా రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నల్ల రాంరెడ్డి పోలేపల్లి ఇంద్రసేనా రెడ్డి మాదం శెట్టి శివకుమార్ యజ్ఞాచార్యులు కిడాంబి నరసింహ దేశికన్ తదితరులు పాల్గొన్నారు.

## బావిలో పడిన వృద్ధుడి మృతి ఎస్ఐ యుగంధర్ రెడ్డి



**పెబ్బేరు, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** ప్రమాదవశాత్తు బావిలో పడి వృద్ధుడు మృతి చెందిన సంఘటన పెబ్బేరు మున్సిపల్ శివారులో చోటుచేసుకుంది. ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెబ్బేరు పట్టణానికి చెందిన వైనమోని బుచ్చన్న (65) శనివారం ఇంటి నుండి గొర్రెలకు గడ్డి తీసుకోని వస్తానని చెప్పి పెబ్బేరు శివారులో గల కారుపాకుల కృష్ణయ్య బావిలో స్నానం చేయడానికి దిగి ప్రమాదవశాత్తు మునిగి మరణించాడు. మృతుడి కుమారుడు రాజేష్ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని రాఘవరాజు పల్లి గ్రామం వద్ద ఆదివారం బొలేరో వాహనం, కారు రెండు ఎదురెదురుగా ఢీ కొనడంతో కారులో ప్రయాణిస్తున్న చిన్నారి హర్షిని రెడ్డికి తీవ్ర గాయాలు కాగా చికిత్స కోసం అనంతపురం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. ఈ రోడ్డు ప్రమాదంలో మరో నలుగురికి తీవ్ర గాయాలు కాగా గాయపడ్డ బాధితులను తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రెండు వాహనాలు అతివేగంగా రావడం వల్లనే రోడ్డు ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న కొలిమిగుండ్ల సిఐ రమేష్ బాబు సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు కొలిమిగుండ్ల సీఐ రమేష్ బాబు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## మట్టి మాఫియాను...
# కాపాడుతున్న ఇరిగేషన్ అధికారులు

- కొండపాక మండల పరిధిలోని కుంటలు కాలువలు విధ్వంసం
- మామూళ్ల మత్తులో మైనింగ్, ఇరిగేషన్ అధికారులు
- ప్రభుత్వం మారినా అక్రమాలు ఆగలేదు
- జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలంటున్న ప్రజా సంఘాలు

**సిద్దిపేట, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలంలో మట్టి మాఫియా బరితెగించి పెట్రేగిపోతున్నారు. అనుమతులు లేని అక్రమ మట్టి దందా జోరుగా సాగుతున్న సంబంధిత ఇరిగేషన్ అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. రాత్రి పగలు తేడా లేకుండా, ట్రాక్టర్లతో చెరువు మట్టిని వెంచర్లల్లోకి తరలిస్తున్నారు. టాక్టర్ల వేగం తాకిడికి జప్తి నాచారం వెల్లే రోడ్డు ధ్వంసం అయ్యి దిచక్ర వాహన దారులకు, పాదాచారులకు, ఆటోలు, కార్లు వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి.అంటే అక్రమ మట్టి రవాణా ఏ మేరకు జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు, మండలంలో కొండలు గుట్టలు చెరువులు కాలువలు అసైన్డ్ భూములు అనే తేడా లేకుండా తవ్వుతూ మట్టి రవాణాలను చేపడుతూ లక్షల రూపాయలు జేబులు నింపుకుంటున్నారు అక్రమార్కులు. ఇరిగేషన్ అధికారులు మామూళ్ల మత్తులో పడి మట్టి మాఫియాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెళ్ళు వెత్తుతున్నాయి. మండల పరిధిలో ఏ గుట్ట చూసిన, ఏ చెరువు చూసిన బాయిలను తలపించే విదంగా దర్శనమిస్తున్నాయి, ప్రతి రోజు మండలంలో మట్టి తవ్వకాలు చేపడుతున్న విషయం అధికారులకు చేరువయ్యే విదంగా కథనాలు ప్రచురించినా అధికారులెవ్వరు అటువైపు చూసిన పాపన ఉండదు. అనుమతులు లేకుండా గత నాలుగు రోజులనుండి జోరుగా బొమ్మకుంట చెరువులో అక్రమ మట్టి రవాణా చేస్తూ, సొమ్ము చేసుకుంటున్న మట్టి తోడేళు ,, అక్రమ మట్టి తరలింపుపై ఇరిగేషన్ అధికారులను మేల్కొలిపే విదంగా వరుస కథనాలు ప్రచురించినా స్పందించక పోవడం చూస్తుంటే వారు మామూళ్ల మత్తు నుండి తేరుకోలేక పోతున్నారని పిస్తుందనడానికి చూస్తుంటేనే అర్థమౌతుందని అంటున్నారు స్థానికులు. మట్టి మాఫియాకు ప్రోత్సహిస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకొని అక్రమ మట్టి దందాను అదుపు చేయాలని, ప్రజలు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

### ఇరిగేషన్ అధికారి, ఏ ఈ వివరణ

ఇరిగేషన్ అధికారి, ఏఈ భాగ్యలక్ష్మికి ఫోన్ ద్వారా వివరణ కోరగా చెరువు మట్టి అనుమతుల కోసం అర్జీ పెట్టుకున్నది వాస్తవమే కాని,వారికి మా పై ఉన్నత అధికారి అనుమతులు ఇచ్చి ఉండవచ్చు నాకు మాత్రం తెలియదు అని తెలిపారు. మీ ఉన్నతాధికారి కాంటాక్ట్ మొబైల్ నెంబర్ ఇవ్వండి వాస్తవాన్ని తెలుసుకుంటామని కోరితే నిరాకరించారు. విధినిర్వహణలో భాగమైన ఏఈ భాగ్యలక్ష్మి జవాబుదారీతనం పట్ల ఎంత గౌరవం ఉందొ అర్ధమవుతుంది.




### టాస్క్ ఫోర్స్ అధికారుల వివరణ

మాకు అందిన సమాచారం మేరకు మేము చేపడుతున్న తవ్వకాలవద్దకు, సిబ్బందితో చేరుకొని విచారించగా మేము రైతులము మా పొలములకు మట్టిని తరలిస్తున్నామని, వారు చెప్పడంతో అందుకు మేము ఎలాంటి చర్యలు తీసుకోలేదని టాస్క్ ఫోర్స్ ఉన్నతాధికారి రమేష్ తెలిపారు.

## దొడ్డు ఇసుకను సన్నంగా మారుస్తున్న వైనం

- ఇసుక దందాను అరికట్టే వారెవరు
- దళారులకు వత్తాసు పలుకుతున్న అధికారులు



**ధర్మపురి, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని దొడ్డు ఇసుకను సన్నం ఇసుకగా మారుస్తున్న వైనం, ఇసుక దందాను అరికట్టే వారెవరు? దళారులకు వత్తాసు పలుకుతున్నారా అధికారులు పెద్దపల్లి జిల్లా నుండి జగిత్యాల జిల్లాకు యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతోంది. తీగ లాగుతే డొంక కదిలినట్టు ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మారం మండలంలో గుట్టు చప్పుడు కాకుండా ఇసుక దందా జోరుగా కొన సాగుతుంది. ఇసుక డంపులు ఏర్పాటు చేయటం సన్న రకం దొడ్డు రకం వేరు చేసి అమాయక ప్రజల అవసరాన్ని అవకాశంగా మలుచుకొని అధిక ధరకు ఇసుక విక్రయిస్తూ దళారులు దండిగా జేబులు నింపుకుంటున్నారు. ఇదంతా అధికారుల కనుసన్నలలో జరుగుతున్నట్టు జోరుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. జూలపల్లి కమ్మర్ ఖాన్ పేట్, మల్లాపూర్ ఎక్స్ రోడ్ నుండి పత్తిపాక, నర్సింగాపూర్ గ్రామాల మీదుగా రోజుకు సుమారు ఇరవై నుండి ముప్పై ట్రాక్టర్ల ఇసుక అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తూన్నారు. ఏది ఏమైనా ప్రజల అవసరం దళారులకు అవకాశంగా మారి అక్రమ ఇసుక రవాణా వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పెడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

### రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరు బాలరాజ్ గౌడ్



**వలిగొండ, ఏప్రిల్ 20(నిఘా న్యూస్):** వలిగొండ మండలం కెర్చిపల్లి గ్రామం ఈనెల 24న ఆలేరులో పాల రైతుల రాష్ట్ర సదస్సు జరుగుతోంది ఈ సదస్సును జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి పాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరు బాలరాజ్ గౌడ్ పిలుపునిచ్చారు. విజయ డైరీ మదర్ డైరీ పాల రైతుల పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలని అలాగే పాల రైతులకు ప్రభుత్వం ప్రకటించిన ఇన్సెంటివ్ ఐదు రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కందడి సత్తిరెడ్డి, పాల రైతుల చైర్మన్ కందుకట్ల సాయి రెడ్డి మరియు పాల రైతులు దయ్యాల మల్లేశం దయ్యాల సత్య రాములు లోడ యాదయ్య కళ్లెం కృష్ణారెడ్డి కందడి నర్సిరెడ్డి గుండు బాల్ రెడ్డి దయ్యాల బుచ్చయ్య ఏనుగు సత్తిరెడ్డి ఉంగరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దైవ సమానుడు చంద్రబాబు

### ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకల్లో హెూం మంత్రి అనిత



**అనకాపల్లి, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి లో హెూం మంత్రి అనిత క్యాంప్ కార్యాలయం దగ్గర ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దైవ సమానులైన చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. చంద్రబాబు హయాంలో మేము పనిచేయడం పూర్వజన్మ సుకృతం. నేను సీఎంకు ఏకలవ్య శిష్యురాలని అని అనిత చెప్పుకొచ్చారు.

## సీలేరు నదిలో ఇద్దరు యువకుల గల్లంతు





**చింతూరు, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** చింతూరుకు చెందిన ఆరుగురు యువకులు ఆదివారం కావడంతో చింతూరుకు చెందిన మనోజ్ కుమార్, రవి, వడ్డాది సిద్ధార్థ, విఆర్ పురానికి చెందిన తెల్లం వెంకన్న బాబు, నాగుల దిలీప్ కుమార్, సుగ్రీయ శీను అనే వ్యక్తులు చింతూరు సమీపంలోని సీలేరు నదికి విహార యాత్రకు వెళ్లారు. అందులో చింతూరుకు చెందిన నాగుల దిలీప్ కుమార్ (25) సుగ్రీవ శీను (25) అనే వ్యక్తులు సీలేరు నదిలో గల్లంతయ్యారు. చింతూరు ఐటిడిఎ పిఓ. అపూర్వ భరత్, చింతూరు ఏ ఎస్ పి పంకజ్ కుమార్ మీనా ఆదివారం రాత్రి సంఘటన స్థలాన్ని సందర్శించారు. అయినా ఆచూకీ తెలియ రాలేదు.

## మల్కాజిగిరిలో.. ప్రభుత్వ ఆదాయానికి...
# పంగనామాలు



- ఫిర్యాదులు అందితేనే చర్యలు అంటున్న టౌన్ ప్లానింగ్
- యధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేసుకోండి
- ఫిర్యాదులు రాకుండా చూసుకోండి

**మల్కాజిగిరి, ఏప్రిల్ 20 (నిఘా న్యూస్):** సర్కిల్ పరిధిలోని మల్కాజిగిరి, వినాయక నగర్, సఫిల్గుడా, నేరేడ్ మెట్, వినాయక్ నగర్ డివిజన్ లలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అనుమతులకు మించి అదనపు ఫ్లోర్లతో నిర్మాణాలు చేపడుతున్నా మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో పాటు నిర్మాణదారులు ఆడింది ఆట, పాడింది పాటగా మారింది. ఇదే అదనుగా అధికారులు, చైన్ మెన్ అక్రమ నిర్మాణదారుల నుంచి అందిన కాడికి దండుకుంటూ రెండు చేతులా సంపాదిస్తూ తమ జేబులు నింపుకుంటున్నా రని బహిరంగ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో జిహెచ్ఎంసి ఆదాయానికి అధికారులు, చైన్ మెన్ లు గండి కొడుతున్నా ఉన్నతా ధికారులు మాత్రం తమ కేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినవస్తున్నాయి. నిర్మాణదారులు ఎలాంటి సెట్ బ్యాక్‌లు, డివియేషన్స్ లేకుండా యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపట్టి బిల్డర్ సొమ్ము చేసుకుంటున్నా మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం,ఎటువంటి అక్రమ చర్యలు తీసుకోవడానికి మీనమేషాలు లెక్కిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఆయా డివిజన్‌లలో నియమ నిబంధనలు అతిక్రమించి చేపడుతున్న అక్రమ నిర్మాణాల కూల్చివేతలో అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని నిర్మాణదారులు వారి ఇష్టానుసారంగా పాత భవనాలపై అదనపు అంతస్తులు నిర్మిస్తున్నా, రెసిడెన్షియల్ అనుమతి తీసుకుని కమర్షియల్ బహూళ అంతస్థుల భవనాలు చేపడుతున్నా చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. అక్రమ నిర్మాణాలు చేపట్టినప్పుడు ఆదిలోనే అధికారులు దృష్టి సారించి నోటీసులు జారీ చేసి హెచ్చరిస్తే నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగవనిని, టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం,చైన్ మెన్ ల చేతివాటం వల్లనే అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఎప్పుడైనా ఏదైనా పత్రికలలో లేదా మీడియాలో అక్రమ నిర్మాణాలపై కథనాలు వెలువడితేనే మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, తూ తూ మంత్రంగా నోటీసులు జారీ చేస్తారని, నిర్మాణదారుల నుంచి లక్షల్లో అమ్యామ్యాలు వసూలు చేసుకొని అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తుంటారని వీరిపై ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. జిహెచ్ఎంసి విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మల్కాజిగిరి సర్కిల్ పై దృష్టి సారించి అక్రమ నిర్మాణాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

### చైన్ మెన్ మహమ్మద్ హావా...!

ఎక్కడా చూసినా అక్రమ నిర్మాణాలు దీనికి వత్తాసు పలుకుతున్నది చైన్ మెన్ మహమ్మద్ అని తెలుస్తోంది. ఎవరైనా కంప్లైంట్ ఇస్తే, నేను బయట ఉన్నానని చెప్పుకుంటూ, పాత బిల్డింగ్ దగ్గర వసూళ్ళ రాజగా మారాడని చైన్ మెన్ మహమ్మద్ పై ఆరోపణలు ఉన్నాయి. అధికారులకు చెప్పకుండా తన ఇష్టానుసారంగా బ్రోకర్లు చెప్పిన మాటలు వింటూ, ఎక్కడ అక్రమ నిర్మాణాలు జరిగిన అక్కడ వెంటనే వాలిపోతాడు చైన్ మెన్ మహ్మద్. గతంలో ఇతను చేసిన పనులకు కొన్ని నెలలు విధుల నుండి తొలగించారు. అయినా అతను తీరు మారలేదని కాలనీ వాసులు గగ్గోలు పెడుతున్నారు. అక్రమ నిర్మాణాలలో సవతి తల్లి ప్రేమ చూపుతాడని, అమ్యామ్యాలు రాకుంటే నోటీసులు జారీ చేయిస్తాడని, దండిగా వసూలైన తర్వాత అధికారులు ఎవరూ అక్రమ నిర్మాణాలు వంక కన్నెత్తి కూడా చూడకుండా చైన్ మెన్ జాగ్రత్తలు తీసుకుంటాడని పలువురు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు.



### సెక్షన్ ఆఫీసర్ సంగీత వివరణ

ఇదే విషయమై టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ సంగీత వివరణ కోరగా ఆమె స్పందించారు. అక్రమ నిర్మాణాలపై తమకు ఫిర్యాదు అందితే పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com